
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

పల్నాడు జిల్లా వార్తలు





● పట్టాభిపురంలోని ఒక పెట్రోలు బంకులో మూలనపడ్డ గాలిపంపు

బైపాస్ రోడ్డు అటకెక్కింది..

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

○ అలైన్‌మెంట్ మార్పు ప్రతిపాదనలతో సరి
○ ముగిసిన గడువు.. కొత్త గెజిట్ ఇస్తేనే భూసేకరణ

167ఏ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా నరసరావుపేట పట్టణానికి ప్రతిపాదించిన బైపాస్‌రోడ్డు నిర్మాణం అటకెక్కింది. భూసేకరణ కోసం ఇచ్చిన గెజిట్ గడువు కూడా ముగిసింది. గతంలో ప్రతిపాదించిన అలైన్‌మెంట్‌లో మారుస్తూ ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదన ఆమోదానికి నోచుకోలేదు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇక ఇప్పట్లో బైపాస్ నిర్మాణం లేనట్లేనని తెలుస్తోంది. ఓడ రేవు, పొందుగుల జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా భవిష్యత్‌లో ట్రాఫిక్ ఇబ్బందుల దృష్ట్యా నరస రావుపేట పట్టణ పరిధి బయటి నుంచి బైపాస్ నిర్మించాలని ప్రతి పాదన చేశారు. ఈ క్రమంలో అలైన్‌మెంట్ మార్పు చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కొత్త అలైన్‌మెంట్ ప్రతిపాదనలు పంపి ఆరు నెలలు గడుస్తున్నా ఎటూ తేల్చలేదు. ఈలోగా బైపాస్ భూసేకరణకు ప్రకటించిన గెజిట్ గడువు ముగిసిపోయింది. ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు ఒక వేళ తిరస్కరించినా భూసేకరణ చేసే పరిస్థితి లేదు. తాజాగా భూసేకరణకు సంబంధించి ఏ రోజు గెజిట్ ఇస్తే ఆ రోజు వరకు ఉన్న మార్కెట్ విలువ ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంటుంది. బైపాస్‌కు పాత అలైన్‌మెంట్ వల్ల విలువైన భూములు, స్థిరాస్తి వెంచర్లు కోల్పోవాల్సి వస్తుందని నిర్ధారించారు. కేసానుపల్లి ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి జొన్నలగడ్డ, ఇస్సపాలెం, గుంటగార్లపాడు రావిపాడుల మీదగా బైపాస్ నిర్మించాలని భూసేకరణ కోసం ఏర్పాట్లు చేశారు. ఇందుకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌పై బాధితులు తీవ్రంగా వ్యతిరేకించారు. పైగా మున్సిపాల్టీ పరిధిలో బైపాస్ ఎలా నిర్మిస్తారన్న వాదన వచ్చింది. ఈ క్రమంలో బాధితుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అలైన్‌మెంట్ మార్పు చేశారు. ఈ పరిస్థితుల్లో రెండు ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్లను రూపొందించారు. బసికాపురం వద్ద చిలకలూరిపేట రోడ్డు నుంచి ప్రారంభమై జొన్నలగడ్డ, సాతూలూరు గ్రామాల మధ్య గుంటూరు రోడ్డును క్రాస్ చేస్తూ ములకలూరు గోళ్ళపాడు మధ్య సత్తెనపల్లి రహదారి మీదగా దేచవరం ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న పల్నాడు రహదారికి కలిపేలా బైపాస్ నిర్మాణానికి ఒక అలైన్‌మెంట్‌ను రూపొందించారు. అమీన్‌సా హెబ్‌పాలెం వద్ద చిలకలూరిపేట రహదారి నుంచి పైన సూచించిన ప్రాంతాల గుండా బైపాస్ నిర్మించాలని మరో అలైన్‌మెంట్‌ను రూపొందించారు. పాత అలైన్‌మెంట్‌తో పోలిస్తే కొత్త అలైన్‌మెంట్ ప్రకారం బైపాస్ నిర్మిస్తే దాదాపు 10 కిలోమీటర్ల దూరం పెరుగుతుందని అంచనా వేశారు. దీని వల్ల రోడ్డు నిర్మాణ వ్యయం కూడా భారీగా పెరిగే అవకాశం ఉంది. అయితే భూసేకరణ వ్యయం తగ్గుతుందని అంచనా వేశారు. రహదారి నిర్మాణానికి ఎంత భూమి అవసరం అవుతుందో కూడా ప్రాథమిక అంచనా వేశారు. కొత్త అలైన్‌మెంట్‌కు సంబంధించి రెండు ప్రతిపాదనలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపారు. ఈ ప్రతిపాదనలపై కేంద్ర నిర్ణయం వెల్లడించే వరకు పాత అలైన్‌మెంట్‌కు సంబంధించి భూసేకరణ తదితర పనులను నిలిపివేశారు.



బైపాస్‌రోడ్డు అలైన్‌మెంట్ రేఖా చిత్రం

చిలకలూరిపేట పరిధిలో భూసేకరణ

జాతీయ రహదారి 167ఏ నిర్మాణంలో చిలకలూరిపేట, నరసరావుపేట, రొంపిచర్ల, నకరికల్లు మండలాల పరిధిలో భూసేకరణ చేయాల్సి ఉంది. నాలుగు వరసలుగా రోడ్డు విస్తరణ, చిలకలూరిపేట, నరసరావుపేట పట్టణాలకు బైపాస్ నిర్మాణానికి 739.31 ఎకరాల భూమి సేకరించాలని జాతీయ రహదారి శాఖ గుర్తించింది. దీనిలో 706.80 ఎకరాల ప్రైవేట్ భూమి, 32.51 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు నిర్ధారించారు. నరసరావుపేట బైపాస్ అలైన్‌మెంట్ మారుస్తుండటంతో సేకరించాల్సిన భూమి పెరుగుతోందని అంచనా వేశారు. చిలకలూరిపేట మండలం కంతేటివారికండ్రికలో 6.81 ఎకరాలు, గొట్టిపాడులో 13.62, పసుమర్రు 100.44, చిన కండ్రిక 5.33, బొప్పూడి 58.49, పురుషోత్తపట్నం 16.52, కావూరు 49.15, నాదెండ్ల మండలం గోవిందాపురంలో 43.76, గణపవరంలో 5.80, ఇర్లపాడు 14.66, కనపర్రులో 4.91 ఎకరాల భూమిని సేకరణకు గుర్తించారు. గొట్టిపాడు, పసుమర్రు, బొప్పూడి గ్రామాల పరిధిలో భూసేరణను వేగవంతం చేశారు. కాగా నరసరావుపేట మండలంలో చేపట్టాల్సిన భూసేకరణను పూర్తిగా నిలిపివేశారు. కొత్త అలైన్ మెంట్‌కు సంబంధించి ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చే వరకు భూసేకరణ ఉండదని సంబంధిత అధికారులు తెలిపారు.

ప్రమాణాలకు.. పాతర!

● పెట్రోల్ బంకుల్లో కనీస సౌకర్యాలు కరువు
● ఉచిత గాలి, తాగునీరు, ఫస్టెయిడ్ బాక్స్ సహా 6 సేవలు కల్పించాలి
● వాటిని ఏమాత్రం అమలు చేయని బంకు నిర్వాహకులు
● పర్యవేక్షణ, తనిఖీలు కొరవడడంతో నిబంధనలకు తిలోదకాలు
● వినియోగదారుల అవగాహనపై అధికారుల నిర్లక్ష్యం



గుంటూరు, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): రోజూ లక్షల రూపాయల లావాదేవీలు జరిపే పెట్రోల్‌బంకుల్లో వినియోగదారులకు అందాల్సిన కనీస సౌకర్యాలు కూడా అందడం లేదు. ఇంధనాన్ని విక్రయించడమే కాదని, వినియోగదారులకు పలురకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసినా జిల్లాలో వాటిని పట్టించుకునేవారే లేరు. నిబంధన అమలుకు పూనుకోవాల్సిన అధికారులు వాటిని ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలో వున్న 300కు పైగా పెట్రోలు బంకుల్లో 90 శాతానికి పైగా పెట్రోలు బంకుల్లో నిర్వాహకులు యథేచ్ఛగా నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు.

టైర్లలో ఉచితంగా గాలి..

పెట్రోల్ బంకుల్లో వినియోగదారుల వాహనాల టైర్లకు గాలిని ఉచితంగా నింపాలి. గాలి నింపే యంత్రం విధిగా ఉండాలి. చాలా బంకుల్లో వాటిని సక్రమంగా నిర్వహించడం లేదు. నూటికి 90 చోట్ల అవి పని చేయని స్థితిలోనే వున్నాయి. పనిచేస్తున్నా కొన్ని బంకుల్లో నిర్వాహకులు యంత్రం పని చేయడం లేదని, సిబ్బంది లేరని తప్పించుకుంటున్నారు. శివారు ప్రాంతాల్లోని బంకుల్లోకి లారీలు, ట్రక్కుల వంటి భారీ వాహనాలు వస్తుంటాయి. వాటికి కూడా గాలి నింపేందుకు నిర్వాహకులు తిరస్కరిస్తున్నారు. మరికొంత మంది బలవంతగా డబ్బు వసూలు చేస్తున్నారు. ద్విచక్రవాహనానికి టైరుకు రూ.5, కార్లు, ఇతర భారీ వాహనాలకు రూ.10 వసూలు చేస్తున్నారు.

మరుగుదొడ్లు, మూత్రశాలలు కరువు

ప్రతీ పెట్రోలు బంకులో మరుగుదొడ్లు అందుబాటు లో ఉంచాలి. చాలామంది బంకుల నిర్వాహకులు వాటిని నిర్వహించడం లేదు. చాలాచోట్ల మూత్రశాలల బోర్డులు పెట్టి సరిపుచ్చారు. ఒక వేళ మరుగుదొడ్లు వున్నా వాటి నిర్వహణ లేకపోవడంతో అవి నిరుపయోగంగానే పడివుంటున్నాయి. చాలాబంకుల్లో అవి సిబ్బంది కోసమే అన్నట్లు ఇతరులకు అనుమతించడం లేదు.

అవగాహనాలేమి.. అధికారుల బాధ్యత

పెట్రోల్‌బంకుల్లో విధిగా కల్పించాల్సిన సౌకర్యాలపై వినియోగదారులకు ఎవరికీ తెలియదంటే అతిశయోక్తి కాదు. ఈ విషయాలు వినియోగదారులకు తెలిపేలా ప్రభుత్వంగానీ, సంబంధిత అధికారులుగానీ కనీస చర్యలు తీసుకోకపోవడంతో వినియోగదారులు తమకు హక్కుగా రావాల్సిన సౌకర్యాలను అన్నింటినీ కోల్పోతున్నారు. లీటరు పెట్రోల్ లేదా డీజిల్‌కు వినియోగదారుడు పెట్రోల్ బంకుల వారికి 4 నుంచి 6 పైసలు మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్వహణ కోసం పన్ను రూపంలో చెల్లిస్తున్నాడు. సగటున ఒక పెట్రోల్ బంకులో రోజుకు 10వేల లీటర్ల చమురు అమ్మితే టాయిలెట్స్ నిర్వహణ వ్యయం కింద ఆ బంకుకు వచ్చే ఆదాయం రోజుకు రూ.500 కంటే ఎక్కువే వుంటుంది. ఆ డబ్బుతో టాయిలెట్, మంచినీరు ఇతర సౌకర్యాలను అందించాల్సిన బాధ్యత పెట్రోల్ బంకులదే.



గుంటూరు నగరంపాలెం లోని పెట్రోలు బంకులో పనిచేయని గాలిపంపు

తాగునీరు ఉండదు..

పెట్రోల్ బంకుల వద్ద తాగునీటి వసతి కూడా ఉండాలి. కానీ చాలా బంకుల్లో ఈ సౌకర్యం కల్పించడం లేదు. వచ్చేది వేసవి కాలం కావడంతో తాగునీటి అవసరం ఎక్కువగా వుంటుంది. వాస్తవానికి బంకు నిర్వాహకుడు ఆర్వో యంత్రం, వాటర్ కూలర్, వాటర్ కనెక్షన్ స్వయంగా పొందాలి. దాంతోపాటు ప్రతి పెట్రోలు బంకులో ఫిర్యాదుల పెట్టె, లేదా రిజిస్టర్ వినియోగదారులకు అందుబాటులో వుంచాలి. పలు పెట్రోల్ బంకుల్లో కల్తీపెట్రోల్ అమ్ముతున్నారన్న ఫిర్యాదులు తరుచూ వినపడుతున్నా ఫిర్యాదుల పెట్టె లేకపోవడంతో వినియోగదారులు ఆ సౌకర్యాన్ని వాడుకోలేకపోతున్నారు. దీంతోపాటు ఇంధన నాణ్యతను పరిశీలించుకునే సదుపాయాన్ని కూడా బంకులోనే అందుబాటులో వుంచాలి. వాటిని కూడా పెట్రోలు బంకు నిర్వాహకులు పాటించడంలేదు. వీటితోపాటు రోడ్డు ప్రమాదానికి గురైనవారికి అందుబాటులో ఉండేలా ప్రతి పెట్రోలు బంకులో ఒక ప్రథమ చికిత్స బాక్సు, ఒక టెలీఫోన్ వుంచాలి. కానీ ఇవేవీ పెట్రోలు బంకు నిర్వాహకులు పాటించడం లేదు.



హిందూ కాలేజీ సెంటర్లో మంచి నీటి సదుపాయం పరిస్థితి ఇది..

పర్యవేక్షణ, తనిఖీలేవి?

పెట్రోల్ బంకుల్లో సేవలపై సంబంధిత అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదు. తనిఖీలు కూడా చేయడం లేదు. పెట్రోల్ బంకుల వద్ద వినియోగదారులు తమకు జరిగిన నష్టంపై ఆందోళన చేసినప్పుడు మాత్రమే హడావుడి చేస్తున్న అధికారులు ఆ తర్వాత ఆటువైపు కన్నెత్తి చూడడం లేదు. అధికారులు తనిఖీ చేసి తగు చర్యలు తీసుకోవచ్చు. నిబంధనలు బేఖాతరు చేసేవారిపై జరిమానా విధించవచ్చు. బంకుల ను మూసివేయవచ్చు. కానీ గడిచిన ఐదేళ్లలో అలాంటి దాఖలు మచ్చుకు కూడా లేవు.

ఆర్డినరీ చార్జీలు అమల్లోకి..

● ఎన్నికల వేళ రైళ్ల చార్జీల పునరుద్ధరణ
● గుంటూరు - విజయవాడ రూ.10కే టిక్కెట్
● రేపల్లెకు రూ.20, మాచర్ల టిక్కెట్ రూ.30 మాత్రమే


గుంటూరు, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో సాధారణ రైలు ప్రయాణికులకు కేంద్ర ప్రభుత్వం తాయిలం ప్రకటించింది. కోవిడ్ తర్వాత పాసింజర్ రైళ్లను స్పెషల్ ట్రైన్లుగా నడుపుతూ మెయిల్/ఎక్స్‌ప్రెస్ చార్జీలను వసూలు చేస్తూ వచ్చిన రైల్వే శాఖ పాత ఆర్డినరీ చార్జీలను పునరుద్ధరించింది. అయితే దక్షిణ మధ్య రైల్వే జోన్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ నుంచి ఉత్తర్వులు రాకపోవడంతో గుంటూరు రైల్వే డివిజన్ కమర్షియల్ అధికారులు మంగళవారం సాయంత్రం వరకు స్పెషల్ చార్జీలనే వసూలు చేశారు. ఆర్డినరీ చార్జీ ఆప్షన్‌ను యూటీఎస్ యాప్‌లో మంగళవారం నుంచి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో చార్జీలను బుధ/గురు వారాల నుంచి అమలు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కోవిడ్ లాక్‌డౌన్ తర్వాత ప్రయాణికుల క్రమబద్ధీకరణ పేరుతో ఆర్డినరీ పాసింజర్ రైళ్లను ప్రత్యేక పాసింజర్స్‌గా రైల్వే శాఖ పట్టాలెక్కించింది. వాటిలో కనీస టిక్కెట్ ధర రూ.30గా నిర్ణయించి ఎక్స్‌ప్రెస్ చార్జీలను వసూలు చేస్తున్నది. గుంటూరు నుంచి నల్లపాడు/ పెదకాకాని /వేజండ్లకు వెళ్లాలన్నా రూ.30 చెల్లించాల్సి వచ్చేది. గుంటూరు నుంచి విజయవాడ, సత్తెన పల్లి, తెనాలికి రూ.30 వసూలు చేస్తున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో కనీస చార్జీ రూ.10(పాత చార్జీ)ని పున రుద్ధరించారు. రేపల్లెకు ప్రస్తుతం రూ.35 ఉన్న చార్జీ రూ.20కి తగ్గనుంది. నరసరావుపేటకు రూ.30 ఉన్న టిక్కెట్ రూ.15కి దిగి వస్తుంది. అలానే పిడుగురాళ్లకు రూ.45 ఉండగా ఇది రూ.20కి తగ్గుతుంది. నడికుడికి రూ.50 నుంచి రూ.25కి, మాచర్లకు రూ.60 నుంచి రూ.30కి తగ్గుతుంది. వినుకొండకు రూ.45 నుంచి రూ.25కు తగ్గుతుంది.



సర్క్యులర్ రాగానే అమలు

రైల్వేబోర్డు సర్క్యులర్‌ని దక్షిణ మధ్య రైల్వే చీఫ్ కమర్షియల్ విభాగం నుంచి తమకు అందగానే పాసింజర్ రైళ్లలో ఆర్డినరీ చార్జీల అమలుని ప్రారంభిస్తామని రైల్వేవర్గాలు తెలిపాయి. మంగళవారం రైల్వేబోర్డు నుంచి సర్క్యులర్ జారీ అయినట్లు సామాజిక మాధ్యమాల్లో వచ్చిందని, అయితే ఆ ఉత్తర్వులు తమకు అధికారికంగా అందాల్సి ఉందని పేర్కొన్నాయి. అప్పటి వరకు స్పెషల్ పాసింజర్ చార్జీలే అమలులో ఉంటాయని స్పష్టం చేశాయి. కాగా ఎన్నికలకు నెల ముందు ఇలా పేదలకు గాలం వేసేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం చార్జీలను తగ్గించిందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

ఒక్కొక్కరికి.. రెండు ఓట్లు



ఓటర్ల జాబితాలోడబుల్ ఎంట్రీ ఆదిలక్ష్మి ఓటు

తుది జాబితాలోనూ తప్పులే • ఓటర్ల జాబితాల్లో వెలుగుచూస్తున్నవైనం
తప్పులు లేని జాబితా తయారీలో అధికారుల విఫలం

సత్తెనపల్లి, ఫిబ్రవరి 27: సత్తెనపల్లి మండలం కట్టమూరులో బూత్ నెంబరు 91లో ముదిగుండ్ల పిచ్చమ్మకు 392 వరుస నెంబరులో ఓటు ఉంది. ఆమెకు అదే బూత్‌లో 926 వరుస నెంబరులో మరో ఓటు ఉంది. నందిగామ గ్రామంలో బూత్ నెంబరు 13లో నందిగామ సునీతకు వరుస నెంబరు 942లో ఓటు ఉంది. అదే గ్రామంలో 14వ నెంబరు బూత్‌లో 589 సీరియల్‌లో కూడా ఆమెకు మరో ఓటు ఉంది. కట్టమూరులోని 91 పోలింగ్ కేంద్రంలో టీ సహన పేరున 277 వరుస నెంబరులో, 284 వరుస నెంబరులో ఓట్లు ఉన్నాయి. అదే గ్రామంలో, అదే బూత్‌లో వరుస నెంబర్లు 275, 285లో టీ రామకృష్ణారెడ్డి అనే వ్యక్తికి ఓటు ఉంది. రాజుపాలెం మండలం చౌటపాపాయపాలెంలో బూత్ నెంబరు 132లో కుంటా ఆదిలక్ష్మికి వరుస నెంబరు 856, 989లో ఓట్లు ఉన్నాయి. రెంటపాళ్లలో బూత్ నెంబరు 97 వరుస నెంబరు 27, 25లో దేరంగుల అనీల్ అనే వ్యక్తి ఓట్లు ఉన్నాయి. ఇక 27 వరుస నెంబరులోని అతడి ఫొటో స్థానంలో ఓ వృద్ధురాలి ఫొటో ఉంది. నకరికల్లు గ్రామంలో బూత్ నెంబరు 187లో వరుస నెంబరు 372లో పల్లబోతుల అనూషాకు ఓటు ఉంది. ఈమెకే చిలకలూరిపేటలో బూత్ నెంబరు 141లో వరుస నెంబరు 258లో ఓటు ఉంది. నకరికల్లు 214 బూత్‌లో 627 వరుస నెంబరులో వంగర బోయిన అంజమ్మకు ఓటు ఉంది. ఈమెకు వెల్దుర్తి మండలం శిరిగిరిపాడులో బూత్ నెంబరు 130లో వరుస నెంబరు 340లో కూడా ఓటు ఉంది. ఇలా పెద్దసంఖ్యలో డబుల్ ఎంట్రీలు వెలుగుచూస్తున్నాయి. దీనినిబట్టి ముసాయిదా ఓటర్ల జాబితాల్లో ఏవైతే తప్పులు ఉన్నాయో అవే తప్పులు ఇటీవల విడుదల చేసిన తుది ఓటర్ల జాబితాలోనూ దర్శనమిస్తున్నట్లు అర్థమవుతుంది. ప్రధానంగా మృతులు, డబుల్ ఎంట్రీలు, చిరునామాల్లో తప్పులు వెలుగుచూస్తున్నాయి. ఓటరు ఫొటో స్థానంలో పురుషుడి బదులు మహిళ ఫొటో ఉంచారు. ఇంటి నెంబర్ల స్థానంలో ఏవేవో సంఖ్యలు, గుర్తులను చేర్చారు. ఒకే ఇంటి నెంబర్‌లో వేర్వేరు ఓట్లు నమోదు చేశారు. ఒకే కుటుంబంలోని వ్యక్తుల ఓట్లను వేర్వేరు బూత్‌లలోకి మార్చారు. గతంలోనూ ఇలాంటి తప్పులే దొర్లగా వాటిపై ఫిర్యాదులు, అభ్యంతరాలను ప్రతిపక్ష పార్టీల నాయకులు, ఓటర్లు చేశారు. ఈ క్రమంలో వాటి సవరణలకు ఎన్నికల సంఘం ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేసి గడువు కూడా ఇచ్చింది. ఇంటింట సర్వే చేసి తప్పులను సవరించి తుది జాబితాలను ఖచ్చితంగా రూపొందించాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఓటర్ల జాబితాల్లోని తప్పులను సరి చేస్తారని అందరూ ఆశించారు. కానీ అవే తప్పులు తిరిగి దొర్లడంపై అటు ఓటర్లు, ఇటు ప్రతిపక్ష పార్టీల నాయకులు అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీటన్నింటిపై అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష పార్టీల నాయకులతో పాటు ఓటర్లు కోరుతున్నారు.



కట్టమూరులో టీ రామకృష్ణ, సహనాల ఓట్ల డబుల్ ఎంట్రీ

కమిషనర్.. మళ్లీ బదిలీ

○ ఎనిమిది నెలలకే రామ్మోహనరావు..
○ రాజకీయ కోణంలోనే మార్చారని ఆరోపణ
● ఏడో కమిషనర్‌గా రవిచంద్రారెడ్డి నియామకం
● నరసరావుపేటలో కొనసాగుతున్న బదిలీల పర్వం

నరసరావుపేట, ఫిబ్రవరి 27: నరసరావుపేట మున్సిపాల్టీలో కమిషనర్ల బదిలీల పర్వం కొనసాగుతుంది. నాలుగున్నరేళ్ల వ్యవధిలో నరసరావుపేట నుంచి ఆరుగురు కమిషనర్లు బదిలీ అయ్యారు. ఇక్కడ పట్టుమని ఏడాది కూడా ఒక్క కమిషనర్ పని చేయలేదంటే ఆశ్చర్యం కాదు. కమిషనర్ల బదిలీ వెనుక రాజకీయ కారణాలున్నాయన్న విమర్శలున్నాయి. ఈ స్థాయిలో రాష్ట్రంలోనే ఏ మున్సిపాల్టీలో కూడా కమిషనర్ల బదిలీలు జరిగి ఉండవు. చెప్పిన పని చేయకపోతే బదిలీ చేయించడం అధికార పార్టీ నాయకులకు ఆనవాయితీగా మారిందన్న ఆరోపణలున్నాయి. మున్సిపాల్టీలో వివిధ పనుల్లో అవకతవకలు, అక్రమాలు చోటు చేసు కుంటున్నాయన్న విమర్శలున్నాయి. ఈ నేపథ్యం లో తమకు సహకరించని కమిషనర్లను ఇక్కడ నుంచి పంపించి వేస్తున్నారన్న ప్రచారం జరుగు తోంది. ప్రస్తుత కమిషనర్ ఎం రామ్మోహన రావును తాజాగా బదిలీ చేశారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. వచ్చే ఎన్నికల్లో తమకు అనుకూలంగా పనిచేయరని భావించి ఆయనను అధికార పార్టీ నేతలు బదిలీ చేయించారన్న ఆరోపణలున్నాయి. గత నెలలోనే రామ్మోహనరావు బదిలీ నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఇంతలో ఆయనను మార్చి కమిషనర్‌గా సీ రవి చంద్రారెడ్డిని నియమించారు. గణాంక అధికారిగా ఉన్న ఆయనను కమిషనర్‌గా నియమించడం వెనుక ఎన్నికలే కారణమని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. జూన్‌లో రామ్మోహనరావు ఇక్కడకు కమిషనర్‌గా వచ్చారు. ఎనిమిది నెలల్లోనే ఆయనను తాడిపత్రి మున్సిపాల్టీకి మార్చారు. ఎన్నికల నిబంధనలు వర్తించనప్పటికీ రామ్మోహనరావును బదిలీ చేయడం విమర్శలకు దారితీస్తోంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో సీ రవిచంద్రారెడ్డి ఏడో కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.



ఎం రామ్మోహనరావు

తిరునాళ్లకు ముమ్మర ఏర్పాట్లు

కోటప్పకొండ(నరసరావుపేట రూరల్), ఫిబ్రవరి 27: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి తిరునాళ్లకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ శివశంకర్ తెలిపారు. ట్రాఫిక్, విద్యుత్, రవాణా, పారిశుధ్యం, వైద్యం, తాగునీరు, బందోబస్తు తదితర అంశాలపై మంగళవారం ఆయన అధికారులతో సమీక్షించారు. నరసరావుపేట నుంచి యనమదల మీదగా కోటప్పకొండకు చేరుకునే రహదారిని కలెక్టర్ పరిశీలించారు. యనమదల వద్ద నిర్మించిన బ్రిడ్జిని, చిలకలూరిపేట మేజరు కాల్వను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తిరునాళ్ల సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో కోటప్పకొండకు వస్తారని, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

అమరావతిలో నేడు సమీక్ష

అమరావతి: మార్చి 8న మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని అమరావతిలోని అమరేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించే భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన ఏర్పాట్లపై బుధవారం ఆర్డీవో మురళీకృష్ణ సమీక్షించనున్నట్లు తహసీల్దారు నారాయణ తెలిపారు. బుధవారం మధ్యాహ్నం అమరేశ్వరాలయ ప్రాంగణంలో సమీక్ష జరుగుతుందన్నారు. సమావేశానికి ఆయా శాఖల అధికారులు, సేవా సంస్థల ప్రతినిధులు తప్పక హాజరు కావాలని కోరారు.



కోటప్పకొండలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ శివశంకర్, ఇతర అధికారులు

7లో..

● జీఎంసీలో ఘనంగా 73వ గ్రాడ్యుయేషన్ సెర్మనీ
● మంచి వైద్యులుగా పేరు తెచ్చుకోండి
● డీఎంఈ డాక్టర్ రఘునందన్ ఉద్బోధ




పట్టాభిషేకం

మిస్సింగ్ నంబర్ టెస్ట్

ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

పార్ట్-2

1. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?



ఎ) 63 బి) 58 సి) 73 డి) 52 సమాధానం: (సి)

వివరణ: మొదటి డయాగ్రామ్‌లో
8 x 4 = 32 6 x 8 = 48 32 + 48 = 80
రెండో డయాగ్రామ్‌లో
7 x 8 = 56 6 x 4 = 24 56 + 24 = 80
అదేవిధంగా మూడో డయాగ్రామ్‌లో
9 x 5 = 45 7 x 4 = 28
45 + 28 = 73 సమాధానం అవుతుంది.

2. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?



ఎ) 45 బి) 62 సి) 56 డి) 72 సమాధానం: (ఎ)

వివరణ: ప్రతి డయాగ్రామ్‌లో కింది రెండు అంకెల లబ్ధం పైన గల సంఖ్య
6 x 7 = 42 9 x 8 = 72అదేవిధంగా
5 x 9 = 45 సమాధానం అవుతుంది.

3. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?

$^{P}32$	$^{R}17$	$^{Q}7$
$^{Q}26$	$^{P}38$	$^{R}8$
$^{R}12$	$^{Q}24$	?

ఎ) P_8 బి) P_6 సి) Q_8 డి) R_7 సమాధానం: (బి)

వివరణ: ఇచ్చిన డయాగ్రామ్‌లో ప్రతి వరుసలోను P, Q, Rలు నిలువుగా, అడ్డంగా ఏదో ఒక స్థానంలో ఉంటున్నాయి.
ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో ఉండాల్సిన అక్షరం P. ప్రతి అడ్డ వరుసలో మొదటి రెండు సంఖ్యలను కూడితే ఏర్పడే సంఖ్య, మూడో స్థానంలో గల సంఖ్యకు వర్గం.
32 + 17 = 49 అనేది 7^2
26 + 38 = 64 అనేది 8^2 అదేవిధంగా
12 + 24 = 36 అనేది 6^2. కాబట్టి సమాధానం P_6 అవుతుంది.

4. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?



ఎ) 15 బి) 72 సి) 54 డి) 32

సమాధానం: (సి)

వివరణ: మొదటి డయాగ్రామ్‌లో 8 x 7 = 56.
రెండో డయాగ్రామ్‌లో 3 x 5 = 15
కాబట్టి మూడో డయాగ్రామ్‌లో 9 x 6 = 54 సమాధానం అవుతుంది.



డాక్టర్ పండిటి మీనాక్షి పవన్
సీనియర్ ఫ్యాకల్టీ

దిక్సూచి DIKSUCHI

హైదరాబాద్ ఐఐఐటీలో
లేటరల్ ఎంట్రీ, పీజీ ఎంట్రెన్స్ టెస్ట్‌లు

హైదరాబాద్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ)- లేటరల్ ఎంట్రీ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్(ఎల్‌ఈఈఈ) 2024, పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్(పీజీఈఈ) 2024 నోటిఫికేషన్‌లను విడుదల చేసింది. లేటరల్ బీటెక్-ఎంఎస్; ఎంటెక్, ఎంఎస్, పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి వీటిని ఉద్దేశించారు. ఈ ఎగ్జామ్స్‌లో సాధించిన మెరిట్ ఆధారంగా ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులకు అడ్మిషన్స్ ఇస్తారు.



లేటరల్ ఎంట్రీ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (ఎల్‌ఈఈఈ)

ఈ ఎగ్జామ్ ద్వారా డ్యూయెల్ డిగ్రీ ప్రోగ్రామ్(బీటెక్-ఎంఎస్)లో లేటరల్ ఎంట్రీకి అవకాశం కల్పిస్తారు. ప్రోగ్రామ్ వ్యవధి నాలుగేళ్లు. మొదట బీటెక్ డిగ్రీని ఆ తరవాత రీసెర్చ్ థీసిస్ పూర్తిచేసి ఎంఎస్ డిగ్రీని పొందవచ్చు.

స్పెషలైజేషన్‌లు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్(ఈసీడీ), కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్(సీఎస్‌డీ)

అర్హత: ఈసీడీ విభాగానికి బీఈ/బీటెక్(ఈసీఈ/ఈటీఈ/ఈఐఈ/ ఈఈఈ/ఐఓటీ/ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్ ఇంజనీరింగ్/ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటర్ ఇంజనీరింగ్); సీఎస్‌డీ విభాగానికి బీఈ/బీటెక్(సీఎస్ఈ/ఐటీ/ఏఐ అండ్ ఎంఎల్/డేటా సైన్స్/సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్) చదువుతున్న అభ్యర్థులు అర్హులు. 2024 జూలై నాటికి నాలుగో సెమిస్టర్ పూర్తిచేసి ఉండాలి. కొవిడ్-19 వల్ల అకడమిక్ ఇయర్‌లో వచ్చిన మార్పుల కారణంగా దరఖాస్తు నాటికి మూడో సెమిస్టర్ పూర్తిచేసినవారిని అనుమతిస్తున్నారు. కనీసం 80 శాతం మార్కులు తప్పనిసరి.

ఎల్‌ఈఈఈ 2024 వివరాలు: ఇది కంప్యూటర్ బేస్డ్ టెస్ట్. అన్నీ ఆబ్జెక్టివ్ ప్రశ్నలే ఇస్తారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగానికి నిర్వహించే పరీక్షలో జనరల్ ఆప్టిట్యూడ్, మేథమెటిక్స్, డిజిటల్ లాజిక్, సర్క్యూట్ థియరీ అండ్ నెట్‌వర్క్స్, ఎలక్ట్రానిక్ డివైజెస్ అండ్ సర్క్యూట్స్, సిగ్నల్స్ అండ్ సిస్టమ్స్ అంశాలనుంచి ప్రశ్నలు అడుగుతారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి నిర్వహించే ఎగ్జామ్‌లో జనరల్ ఆప్టిట్యూడ్, మేథమెటిక్స్, డిజిటల్ లాజిక్, సీ-ప్రోగ్రామింగ్, డేటా స్ట్రక్చర్స్, బేసిక్ అల్గారిథమ్స్ అండ్ ప్రాబ్లం సాల్వింగ్, డిస్క్రీట్ మేథమెటిక్స్ అంశాల నుంచి ప్రశ్నలు అడుగుతారు. పరీక్ష సమయం మూడు గంటలు.

పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్(పీజీఈఈ)

ఈ ఎగ్జామ్ ద్వారా ఎంటెక్, ఎంఎస్, పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలు కల్పిస్తారు. ఎంటెక్, ఎంఎస్ ప్రోగ్రామ్‌ల వ్యవధి రెండేళ్లు. పీహెచ్‌డీ వ్యవధి అయిదేళ్లు. వీటిలో కోర్సు వర్క్ ప్రధానంగా ఉంటుంది. ఎంఎస్, పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లలో అదనంగా రీసెర్చ్ థీసిస్ పూర్తిచేయాల్సి ఉంటుంది.

ఎంటెక్ స్పెషలైజేషన్‌లు: కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ, కంప్యూటర్ ఎయిడెడ్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్, ప్రొడక్ట్ డిజైన్ అండ్ మేనేజ్‌మెంట్

ఎంఎస్(రీసెర్చ్) స్పెషలైజేషన్‌లు: కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, బయోఇన్ఫర్మాటిక్స్

పీహెచ్‌డీ స్పెషలైజేషన్‌లు: కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, బయోఇన్ఫర్మాటిక్స్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, కంప్యూటేషనల్ నేచురల్ సైన్సెస్, స్పేషియల్ ఇన్ఫర్మాటిక్స్, కాగ్నిటివ్ సైన్స్, హ్యూమన్ సైన్సెస్.

అర్హత: ఎంటెక్ ప్రోగ్రామ్‌లో కంప్యూటర్ ఎయిడెడ్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ స్పెషలైజేషన్‌కు సివిల్ ఇంజనీరింగ్‌లో బీఈ/బీటెక్ పూర్తిచేసి ఉండాలి. ప్రొడక్ట్ డిజైన్ అండ్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌కు డిగ్రీ(ఇంజనీరింగ్/టెక్నాలజీ/డిజైన్/సైన్స్) ఉత్తీర్ణులు లేదా మాస్టర్స్ డిగ్రీ(సైన్స్/కంప్యూటర్ అప్లికేషన్స్) ఉత్తీర్ణులు అప్లయ్ చేసుకోవచ్చు. వీరికి కనీసం ఏడాది అనుభవం ఉండాలి. పీహెచ్‌డీలో కాగ్నిటివ్ సైన్స్ స్పెషలైజేషన్‌కు కాగ్నిటివ్ సైన్స్/సైకాలజీ/లింగ్విస్టిక్స్/ఫిలాసఫీ/సైన్సెస్ విభాగాల్లో డిగ్రీ/పీజీ పూర్తిచేసినవారు, ఎంబీబీఎస్/ఎండీ ఉత్తీర్ణులు అర్హులు. హ్యూమన్ సైన్సెస్ స్పెషలైజేషన్‌కు హ్యూమానిటీస్/సోషల్ సైన్సెస్ విభాగాల్లో ఎంఏ పూర్తిచేసిన వారు; బీఈ/బీటెక్ ఉత్తీర్ణతతోపాటు అయిదేళ్ల అనుభవం ఉన్నవారు; ఎమ్మెస్సీ/ఎంఎస్/ఎంటెక్ ఉత్తీర్ణతతోపాటు రీసెర్చ్ థీసిస్ సబ్మిట్ చేసిన వారు అర్హులు. కంప్యూటేషనల్ నేచురల్ సైన్సెస్‌కు ఎమ్మెస్సీ(ఫండమెంటల్ సైన్సెస్) లేదా సీఎస్/ఐటీ/బయోటెక్నాలజీ/బయోఇన్ఫర్మాటిక్స్/బయోమెడ్ విభాగాల్లో బీఈ/బీటెక్/ఎంఈ/ఎంటెక్ పూర్తిచేసి ఉండాలి. మిగిలిన స్పెషలైజేషన్‌లకు ఏదేని ఇంజనీరింగ్ విభాగంలో బీఈ/బీటెక్/ఎంఈ/ఎంటెక్ పూర్తిచేసినవారు; ఎమ్మెస్సీ, ఎంసీఏ, ఎంఏ (మేథ్స్) ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు.

పీజీఈఈ 2024 వివరాలు: దీనిని కూడా సీబీటీ మోడ్‌లోనే నిర్వహిస్తారు. ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. మొదటిది జనరల్ ఆప్టిట్యూడ్. ఇందులో బేసిక్ ఆప్టిట్యూడ్, లాజికల్ రీజనింగ్, కంప్యూటర్స్, మేథమెటిక్స్ అంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడుగుతారు. రెండోది సబ్జెక్ట్ పేపర్. ఇందులో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్ సబ్జెక్టులు ఉంటాయి. అభ్యర్థి డిగ్రీ స్థాయిలో చదివిన విభాగాన్ని అనుసరించి సబ్జెక్ట్ పేపర్ ఎంచుకోవాలి. రెండు పేపర్లకూ నెగెటివ్ మార్కులు వర్తిస్తాయి. సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే పావుమార్కు కోత విధిస్తారు. పేపర్‌కు గంటన్నర చొప్పున మొత్తం పరీక్ష సమయం మూడు గంటలు. ఎంటెక్‌లో ప్రవేశానికి రెండు పేపర్లూ రాయాలి. ఎంఎస్, పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లకు సబ్జెక్ట్ పేపర్ ఉండదు. గేట్ వ్యాలిడ్ స్కోర్ ఉన్నవారిని నేరుగా ఇంటర్వ్యూకి అనుమతిస్తారు. పీహెచ్‌డీలో హ్యూమన్ సైన్సెస్ స్పెషలైజేషన్‌కు ఎగ్జామ్ రాయనవసరం లేదు. వీరు రీసెర్చ్ స్టేట్‌మెంట్ సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.

- **దరఖాస్తు ఫీజు:** రూ.2,500
- **దరఖాస్తుకు చివరి తేదీ:** ఏప్రిల్ 1
- **ఎల్‌ఈఈఈ పీజీఈఈ తేదీ:** మే 4న
- **ఇంటర్వ్యూలు:** లేటరల్ ఎంట్రీకి మే 25న; ఎంఎస్(రీసెర్చ్) ప్రోగ్రామ్‌నకు జూన్ 5, 6; పీహెచ్‌డీకి జూన్ 7, 8
- **వెబ్‌సైట్:** iiit.ac.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్‌ఎల్ https://ejyothy.com/wBs0JgQలో చదవండి.

SCHOLARSHIP ALERT

K.C. Mahindra Scholarships for Post-Graduate Studies Abroad

Description: K.C. Mahindra Scholarships for Post-Graduate Studies Abroad 2024 is an opportunity offered by the K. C. Mahindra Education Trust, a public charitable trust, for graduate students who are willing to pursue postgraduate studies abroad in various fields.

Eligibility: Open for Indian citizens who have a first-class degree or equivalent diploma of similar standard from recognised universities. Applicants must have secured admission or have applied for admission in reputable foreign universities for courses commencing from August 2024 but not later than February 2025.

Prizes & Rewards: Interest-free loan scholarship of up to 10,00,000

Last Date: 31-03-2024 ***Application mode:*** Online only

Short Url: www.b4s.in/aj/KCMQ1

ICRO Amrit Internship Programme

Description: ICRO Amrit Internship Programme 2024 is a joint initiative of the Indian Potash Limited (IPL) and the National Productivity Council (NPC) under the Ministry of Commerce and Industry, Government of India for Class 12 passed, final-year graduation students, graduates, and diploma holders.

Eligibility: Open for Indian nationals aged between 18-45 years. Applicants must be Class 12 passed, final-year graduation students, graduates, or diploma holders with a a valid Aadhaar card.

Prizes & Rewards: A monthly stipend of 6,000 and a certificate of completion.

Last Date to Apply: Round the year

Application: Online Only ***Short Url:*** www.b4s.in/aj/ICRA1

India Fellow Social Leadership Program

Description: India Fellow Social Leadership Program 2024-25 is an opportunity offered by the India Fellow for graduate students and young professionals between 20 and 30 years of age. It is an 18- month leadership program designed to help participants develop their skills and make a positive impact on communities.

Eligibility: Open for Indian citizens aged between 20 to 30 years.

Applicants must be graduates in any discipline or about to complete graduation by the fellowship start date. Students must be ready for an 18-month full-time commitment to the fellowship and prepared to be placed in any part of the country and any the matic area.

Prizes & Rewards: A monthly stipend of up to 22,000 and other benefits

Last Date to Apply: 15-08-2024

Application mode: Online Only

Short Url: www.b4s.in/aj/IFSA2

buddy4study.com


నవ్య | చిత్రజ్యోతి



క్రేజీ కాంబినేషన్

జైలర్ చిత్రం ఇచ్చిన సక్సెస్‌తో రజనీకాంత్ జోష్‌లో ఉన్నారు. వరుస చిత్రాలతో అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఆయన దర్శకుడు టీజే జ్ఞానవేల్ రాజా, లోకేశ్ కనగరాజ్‌తో సినిమాలు చేస్తున్నారు. తాజాగా రజనీకాంత్ హీరోగా మరో చిత్రం ఖాయమైంది. పలు కమర్షియల్ హిట్లు ఇచ్చిన బాలీవుడ్ నిర్మాత సాజిద్ నడియాడ్ వాలా కొత్త చిత్రాన్ని నిర్మించనున్నారు. మంగళవారం ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. రజనీకాంత్‌ను కలసిన ఫొటోను షేర్ చేసి, 'లెజెండరీతో కలసి పనిచేసే అవకాశం నాకు దక్కిన గౌరవం. త్వరలోనే మా మరపురాని ప్రయాణం ప్రారంభిస్తాం' అన్నారు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో ప్రకటించే అవకాశముంది.

వీరమల్లు విజృంభణ ఖాయం



పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు క్రిష్ తెరకెక్కిస్తున్న చిత్రం 'హరిహర వీరమల్లు'. పవన్ కల్యాణ్ రాజకీయాలపై దృష్టి పెట్టడమా? లేక మరేదైనా కారణమో తెలియదు కానీ కొన్ని షెడ్యూల్స్ పూర్తయ్యాక తాత్కాలికంగా చిత్రీకరణ నిలిచిపోయింది. అయితే పవన్ కల్యాణ్ ఈ సినిమాను దాదాపుగా పక్కనపెట్టినట్లేనని కొన్నాళ్లుగా సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం జరుగుతోంది. పలు సందర్భాల్లో మేకర్స్ ఈ ప్రచారాన్ని ఖండించారు. 'హరిహర వీరమల్లు' చిత్రం ఆగిపోలేదని చెబుతూ ఈ మధ్యనే కొత్త రిలీజ్ డేట్‌ను కూడా ప్రకటించారు. అయితే క్రిష్ అనుష్కతో హీరోయిన్ ఓరియంటెడ్ సినిమా తీస్తున్నాడంటూ ప్రచారం మొదలైంది. దీంతో 'హరిహర వీరమల్లు'ను పక్కనపెట్టడం వల్లే ఆయన కొత్త ప్రాజెక్ట్‌ను ఓకే చేశారనే టాక్ నడుస్తోంది. దీంతో ఈ ఊహాగానాలకు తెరదించేందుకు నిర్మాత ఏఎం రత్నం రంగంలోకి దిగారు. చెన్నైలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'హరిహర వీరమల్లు' సినిమా ఆగిపోలేదు. దీనికి కొనసాగింపు చిత్రం కూడా ఉంటుంది. పవన్ కల్యాణ్‌ను హీరోగా మరో స్థాయికి తీసుకెళ్లే చిత్రమిది' అని తెలిపారు. 'డబ్బు కోసమే అయితే పవన్ కల్యాణ్‌తో ఏదో ఒక సినిమా చేసి సంపాదించుకోవచ్చు. కానీ మేం అలా అనుకోవడం లేదు. 'హరిహర వీరమల్లు' సినిమాతో ఆయనకు పేరు రావాలి, మాకు ఎప్పటికీ గుర్తుండిపోవాలనేదే మా కోరిక' అన్నారు. 'హరిహర వీరమల్లు చిత్రం ఆగిపోయిందంటూ కొంత మంది చేస్తున్న ప్రచారం నిజం కాదు. అవన్నీ అసత్యాలే. వాటిని నమ్మకండి' అని పవన్ అభిమానులను కోరారు. అత్యున్నత ప్రమాణాలతో వీఎఫ్ఎక్స్ పనులు చేయాల్సి రావడం వల్ల మేకింగ్‌కు ఎక్కువ సమయం పడుతోందని గతంలో ఏఎం రత్నం చెప్పారు.

ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతారు

వరుణ్‌తేజ్ నటించిన ఎయిర్‌ఫోర్స్ యాక్షన్ మూవీ 'ఆపరేషన్ వాలెంటైన్' మార్చి ఒకటిన విడుదల కానుంది. శక్తి ప్రతాప్‌సింగ్ హడా దర్శకత్వంలో సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ సంస్థ నిర్మించింది. విడుదల సందర్భంగా మంగళవారం వరుణ్‌తేజ్ మీడియాతో మాట్లాడుతూ చిత్ర విశేషాలు వెల్లడించారు.



- దర్శకుడు శక్తి ప్రతాప్‌సింగ్ 2020లో ఈ కథతో నన్ను సంప్రదించారు. కథ నాకు బాగా నచ్చింది. సోనీ పిక్చర్స్ సంస్థకే నేను ఓ సినిమా చేయాల్సి ఉంది. కొన్ని కారణాల వల్ల అది టేకాఫ్ కాలేదు. నేషనల్ అప్పీల్ ఉన్న కంటెంట్ కావడంతో ఇది వారికి కూడా నచ్చింది. చాలా గ్రాండ్ బడ్జెట్‌తో పక్కాగా ప్లాన్ చేసి సినిమా తీశారు. దర్శకుడు ఉత్తరాదివాడే అయినా తెలుగులో చేయాలనే కోరిక ఉంది. అందుకే తెలుగు, హిందీ వెర్షన్స్‌లో తీశాం. ఒక భాషలో తీసిన వెంటనే మరో భాషలో చిత్రీకరించారు.
- దర్శకుడు శక్తి ప్రతాప్‌సింగ్ ఈ ప్రాజెక్ట్ కోసం చాలా రీసెర్చ్ చేశారు. సినిమా అంటే అతనికి ప్యాషన్. అయినా ఏదో ఒక సినిమా చేయాలని అనుకోకుండా నా ద్వారా ఈ చిత్రకథను చెప్పాలని అనుకున్నాడు. ఇంతకుముందు అతను చేసిన షార్ట్ ఫిల్మ్ బాగా వైరల్ అయింది. ఎయిర్‌ఫోర్స్ అధికారులు కూడా అది చూసి ఆశ్చర్యపోయారు. దాన్నే సినిమా చేయాలనుకుంటే కావాల్సిన సహకారాన్ని అందిస్తామని వారు చెప్పారు. దర్శకుడికి వీఎఫ్ఎక్స్ పై మంచి పట్టు ఉండడంతో విజువల్‌గా కూడా చాలా బాగా వచ్చిందీ చిత్రం
- పుల్వామాలో 2019 ఫిబ్రవరి 14న జరిగిన ఉగ్ర దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు వీరమరణం పొందారు. దానికి కారణమైన ఉగ్రవాదులపై ప్రతీకారం తీర్చుకునేందుకు భారత వైమానిక దళం ఆపరేషన్ నిర్వహించింది. వాలెంటైన్ డే నాడు జరిగింది కనుక అలా టైటిల్ పెట్టాం. ప్రతి భారతీయుడు ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యే సినిమా ఇది.
- తొలిసారిగా హిందీలో నటిస్తున్నాను కనుక హిందీ నేర్చుకోవడం కోసం రెండు నెలలు క్లాసులు తీసుకున్నాను. నా భార్య లావణ్య కూడా ఈ విషయంలో హెల్ప్ చేసింది. ఒక సీన్ మొదట హిందీలో షూట్ చేసి, తర్వాత తెలుగులో తీసేవాళ్లు. అప్పుడు మధ్య మధ్యలో హిందీ డైలాగులు కూడా వచ్చేసేవి.
- ఈ సినిమా టీజర్ రిలీజ్ అయ్యాక బాబాయ్‌ను కలిశాను. ఆయన సినిమాల గురించి పెద్దగా మాట్లాడరు. కానీ ఈ సినిమా టీజర్‌ని ఐదారు సార్లు చూసి 'చాలా బాగుంది. ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్‌గా చక్కగా ఉన్నావు. ఈ సినిమా చూడాలని ఉంది' అని అనడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.





న్యూ ఏజ్ ఫిల్మ్ లవ్ మీ

ఆశిష్, వైష్ణవి చైతన్య జంటగా నటించిన చిత్రానికి 'లవ్ మీ' అనే టైటిల్ నిర్ణయించారు. 'ఇఫ్ యు డేర్' అనేది ఉప శీర్షిక. దిల్ రాజు ప్రొడక్షన్స్ బేనర్‌పై అరుణ్ భీమవరపు దర్శకత్వంలో హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి నిర్మించారు. టైటిల్ ప్రకటించిన అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో దిల్ రాజు మాట్లాడుతూ ' ఇదొక న్యూ ఏజ్ ఫిల్మ్. 'ఆర్య' కథ విని ఎలా ఎగ్జయిట్ అయ్యానో ఈ చిత్ర కథ విని అదే అనుభూతి పొందాను. ఈ సినిమా ప్రారంభం కావడానికి కారణం నాగ మల్లిడి. అతను నాకు ఎప్పటి నుంచో పరిచయం. ఓ స్క్రిప్ట్ వినండి.. ఫ్రెండ్‌తో కలసి తయారు చేశానని నాగ చెబితే కథ విన్నాను. నాకు నచ్చడంతో చాలా మందికి చెప్పాను. అందరూ ఎగ్జైట్ అయ్యారు. ఇలా స్క్రిప్ట్ దశలో ఎగ్జైట్ అవడం అరుదుగా జరుగుతుంటుంది. హీరోగా ఆశిష్ కావాలని అడిగారు. అలాగే హర్షిత్, హన్షితలను ఇవ్వమని నాగ అడిగాడు. స్క్రిప్ట్ పూర్తయాక టెక్నీషియన్ల పేరు చెబితే భయం వేసింది. అయినా ఛాయాగ్రాహకుడు పీసీ శ్రీరామ్‌నీ, కీరవాణిగారిని కలసి కథ చెప్పి ఒప్పించారు. ఫిబ్రవరి 27న టైటిల్ అనౌన్స్ చేశాం. ఏప్రిల్ 27న సినిమా విడుదల చేయబోతున్నాం.'ఆర్య' విషయంలో నాకు జరిగిందే ఈ టీమ్‌కు జరగబోతోందనే వైబ్స్ వస్తున్నాయి' అన్నారు. చిత్ర కథానాయిక వైష్ణవి చైతన్య మాట్లాడుతూ 'ఈ మూవీ నాకు ప్రత్యేకం. ఇలాంటి స్టోరీ లైన్ ఎక్కడా చూడలేదు. త్వరలో టీజర్ ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఈ సినిమా చూశాక డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్‌తో ప్రేక్షకులు బయటకు వస్తారు' అని చెప్పారు.

భవానీ వార్డ్‌లో ఏం జరిగింది?



గాయత్రీ గుప్తా, గణేశ్ రెడ్డి, పూజా కేంద్రే ముఖ్య పాత్రలు పోషించిన హారర్ థ్రిల్లర్ 'భవానీ వార్డ్' ఫస్ట్ లుక్‌ను సోమవారం సాయంత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటయిన ప్రెస్‌మీట్‌లో దర్శకుడు జీడీ నరసింహ మాట్లాడుతూ 'నేను చెప్పిన కథ నచ్చి ఇందులో నటించడమే కాకుండా పూర్తి సహకారం అందించిన గాయత్రిగారికి ధన్యవాదాలు. నిర్మాత ప్రోత్సాహంతో, నటీనటుల సహకారంతో అందరికీ నచ్చేలా ఈ సినిమా తీశాను. భవానీ వార్డ్‌లో జరిగే సంఘటనలు ఉత్కంఠభరితంగా ఉంటాయి. హారర్ చిత్రాలను ఇష్టపడే వారికే కాకుండా అందరినీ అలరిస్తుంది' అన్నారు. చిన్న సినిమాలకు ప్రోత్సాహం అందించాలనే ఈ సినిమా తీసినట్టు నిర్మాతల్లో ఒకరైన కల్యాణ్ చక్రవర్తి చెప్పారు. టెక్నికల్‌గా సినిమా చాలా బాగుంటుందని గాయత్రి గుప్తా చెప్పారు. హీరోగా తనకు అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు గణేశ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సినిమాలో ఒక మంచి పాత్ర చేసినందుకు ఆనందంగా ఉందని జర్నలిస్టు సాయి సతీశ్ చెప్పారు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/tvoqe3p లో చదవండి.



వెంకటపాలెం రైతు ధర్నా శిబిరంలో బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేస్తున్న మహిళలు

అమరావతే రాష్ట్ర ఏకైక రాజధాని

● 1533వ రోజుకు రైతుల ఆందోళనలు

తుళ్లూరు, ఫిబ్రవరి 27: మూడు ముక్కలాట ప్రాంతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడానికే తప్ప అభివృద్ధి కోసం కాదని, అభివృద్ధి కోసమే అయితే అమరావతి రాజధాని పనులను సీఎం జగన్‌రెడ్డి విస్మరించారని 33వేల ఎకరాలు రాజధాని అమరావతి కోసం ఇచ్చిన రైతులు అన్నారు. బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్, మూడు ముక్కలాటతో రాష్ట్రాన్ని నాశనం చేయవద్దంటూ రైతులు, రైతుకూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు మంగళవారం నాటికి 1533వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి వారు మాట్లాడుతూ, కులాలు మతాలు, వర్గాలు అంటూ సీఎం జగన్‌రెడ్డి విడదీసి పాలిస్తున్నాడని ఆరోపించారు. బ్రిటీషర్లు అవలంబిస్తున్న విభజించు పాలించు అనే విధానంతో ఉన్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదు కోట్ల మంది ఐక్యతతో అమరావతిని కోరుకోవడంతో విభజన సిద్ధాంతం ఫలించలేదన్నారు. సిద్ధం సిద్ధం అంటూ గోల చేస్తున్న పాలకులు దేనికి సిద్ధం అని ప్రశ్నించారు. రాష్ట్ర సంపద అమరావతిని నాశనం చేసినందుకా.. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరాన్ని పూర్తి చేయలేక పోయినందుకా.. ప్రజావేదికను కూల గొట్టినందుకా.. సంక్షేమ పథకాలు మాటున దోచుకున్నందుకా.. పరిశ్రమలు రాకుండా చేసినందుకా.. దేనికోసం సిద్ధ అని ప్రశ్నించారు. మిమ్మల్ని ఇంటికి పంపటానికి సిద్దంగా ప్రజలున్నారన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. రాజధాని 29గ్రామాలతో పాటు తాడికొండ, మంగళగిరి నియోజకవర్గాలలో ఆందోళనలు కొనసాగాయి.

మార్చి 11వ తేదీ వరకు పలు రైళ్ల రద్దు

గుంటూరు, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): టీఎఫ్‌టీఆర్ పని కారణంగా మార్చి నెల 11వ తేదీ వరకు పలు రైళ్లని రద్దు చేసినట్లు గుంటూరు డీఆర్‌ఎం ఎం.రామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు - నంబూరు - మంగళగిరి సెక్షన్‌లలో ఈ పనులు జరగనున్నాయి. ఈ కారణంగా నెంబరు. 07783 విజయవాడ - గుంటూరు, 07788 గుంటూరు - విజయవాడ, 07779 గుంటూరు - మాచర్ల, 07780 మాచర్ల - గుంటూరు, 07580 మాచర్ల - నడికుడి, 07579 నడికుడి - మాచర్ల, 07628 విజయవాడ - గుంటూరు, 07464 విజయవాడ - గుంటూరు, 07465 గుంటూరు - విజయవాడ, 07786 గుంటూరు - రేపల్లె, 07783 రేపల్లె - తెనాలి, 07630 తెనాలి - విజయవాడ రైళ్లను మార్చి 11వ తేదీ వరకు రద్దు చేశామన్నారు. అలానే నెంబరు. 17282 నరసపూర్ - గుంటూరు ఎక్స్‌ప్రెస్ విజయవాడ వరకే ప్రయాణించి ఆగిపోతుందన్నారు. నెంబరు.17281 గుంటూరు - నరసపూర్ ఎక్స్‌ప్రెస్ మార్చి 11వ తేదీ వరకు గుంటూరుకు బదులు విజయవాడ నుంచి నరసపూర్‌కు బయలుదేరి వెళుతుందన్నారు. ఈ మార్పులు గమనించి ప్రయాణీకులు సహకరించాలని డీఆర్‌ఎం విజ్ఞప్తి చేశారు.

పట్టాభిషేకం

● జీఎంసీలో ఘనంగా 73వ గ్రాడ్యుయేషన్ సెర్మనీ
● మంచి వైద్యులుగా పేరు తెచ్చుకోండి
● డీఎంఈ డాక్టర్ రఘునందన్ ఉద్బోధ

గుంటూరు (మెడికల్), ఫిబ్రవరి 27: వైద్య కళాశాల నుంచి ఎంబీబీఎస్ పట్టాతో సమాజంలోకి అడుగు పెడుతున్న మీరు... తెలివైన వైద్యులుగా కాదు... మనసున్న మంచి వైద్యులుగా పేరు తెచ్చుకోండి.. అంటూ రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు (అకడమిక్) డాక్టర్ జి.రఘునందన్ ఉద్బోధించారు. మంగళవారం గుంటూరు వైద్య కళాశాలలో జరిగిన 73వ గ్రాడ్యుయేషన్ సెర్మనీ 'అక్సాన్ 24'లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జింకానా ఆడిటోరియంలో జరిగిన ఈ వేడుకల్లో 2018 సంవత్సరం బ్యాచ్ వైద్య విద్యార్థులకు ఎంబీబీఎస్ పట్టాలను ప్రదానం చేశారు. తొలుత వైద్య విద్యార్థులతో మూకుమ్మడిగా హిపోక్రాటిక్ ప్రమాణం చేయించారు. గ్రాడ్యుయేషన్ సెర్మనీకి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులూ హాజరుకావడంతో ఉదయం నుంచే కళాశాల ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. డీఎంఈ డాక్టర్ రఘునందన్ ప్రసంగిస్తూ రోగుల పట్ల సానుభూతితో వ్యవహరించాలని ఆయన కోరారు. గ్యాస్ట్రోఎంటిరాలజిస్ట్, ఎన్నారై డాక్టర్ పొదిల ప్రసాద్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులు కేవలం ఎంబీబీఎస్‌తోనే తమ విద్యను ముగించకుండా స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ కోర్సులు చేయాలని సూచించారు. జీఎంసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీటీకే రెడ్డి, వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ప్రభాకర్, ప్రభుత్వ సమగ్రాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్, పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ చందా భాస్కరరావు, జింకానా కోఆర్డినేటర్ డాక్టర్ పీవీ హనుమంతరావు తదితరులు ప్రసంగించారు. అనంతరం డిగ్రీ పట్టా అందుకున్న యువ వైద్యులు గ్రూప్ ఫోటోలతో పాటు తమ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఫొటోలు దిగారు.



ప్రసంగిస్తున్న డీఎంఈ డాక్టర్ రఘునందన్



రఘునందన్ నుంచి డాక్టర్ పట్టాను అందుకుంటున్న విద్యార్థిని

మాచర్లలో వైసీపీ అరాచకాలపై లేఖ

● సీఈవోకు లేఖ రాసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు

గుంటూరు, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): మాచర్ల అసెంబ్లీలో అధికారపార్టీ అరాచకాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు లేఖ రాశారు. పోలింగ్ బూత్‌ల ఆక్రమణకు గురయ్యే మండలాలు, గ్రామాలను లేఖలో ప్రస్తావించారు. త్వరలో సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న ఎన్నికల సంఘం గట్టి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 2009, 2014, 2019లలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నమోదైన ఓటింగ్ డేటాను విశ్లేషించాలని కోరారు. 2021లో జరిగిన స్థానిక సంస్థలు, మునిసిపల్ ఎన్నికల్లో వైసీపీ గూండాలు ప్రతిపక్ష అభ్యర్థులను నామినేషన్లు వేయనీయలేదన్నారు. మాచర్ల, వెల్దుర్తి, కారంపూడి, దుర్గి, రెంటచింతల మండలాల్లో నమోదైన నామినేషన్ల వివరాలు సీఈవోకి నివేదించారు. మాచర్లలో అధికారపార్టీ గూండాలు హత్యలు, దొమ్మి, దోపిడీలు, బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన తమ్ముడు వెంకటరామిరెడ్డిలు చెప్పినట్లు అధికారులు, పోలీసులు ఆడుతున్నారు. మాచర్లలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి. రాబోయే సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

వలంటీర్లతో ఇంటింటికీ కుక్కర్లు

● పంపిణీ చేయిస్తున్న వైసీపీ

అమరావతి, ఫిబ్రవరి 27: దీపం ఉండగానే ఇల్లు చక్కపెట్టుకోవాలన్న చందాన ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే ఎన్నికల తాయిలాలను ఓటర్లకు పంపిణీ చేయాలనే లక్ష్యంతో వైసీపీ నాయకులు వలంటీర్లతో ఇంటింటికీ కుక్కర్లు పంపిణీ చేస్తున్నారు. వలంటీర్లు తమ పరిధిలోని ఇళ్లకు వెళ్లి స్థానిక ఎమ్మెల్యే ఫొటో, ఎన్నికల గుర్తు ఉన్న స్టిక్కర్‌ను అంటించిన కుక్కర్‌ను అందజేస్తూ వారి ఆధార్ నెంబరు నోట్ చేసుకుంటున్నారు. ఇదేం పద్ధతి అని పలువురు చర్చించుకుంటున్నారు.



వలంటీర్లు పంపిణీ చేసిన కుక్కర్

వైద్యాధికారి వేధింపులపై ఫిర్యాదు

● చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వోకు వినతి



వేటపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలంటూ ప్రదర్శన నిర్వహిస్తున్న ఆరోగ్యసిబ్బంది

బాపట్ల ఫిబ్రవరి 27: చీరాల డివిజన్ వేటపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిని వేధింపులకు గురిచేస్తున్న వైద్యాధికారి డాక్టర్ బాలరాజుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వైద్యసిబ్బంది మంగళవారం ఆందోళన చేపట్టారు. ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి స్థానిక డీఎంహెచ్‌వో కార్యాలయం ఎదుట ధర్నాచేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు శేషుబాబు మాట్లాడుతూ వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ కె.బాలరాజు ఏడాది నుంచి సిబ్బందిని మానసిక వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. దీనిపై అనేకసార్లు డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మకు తెలియజేయటం జరిగిందన్నారు. మహిళా ఉద్యోగులను తన మాటలు, చేష్టలతో అసభ్యకర పదజాలంతో వేధింపులకు గురిచేసి ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోసారి డీఎంహెచ్‌వోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశంజిల్లా ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు, ఐఎన్‌టీయూసీ నాయకులు కేపీదాసు, ఎన్.రవి, గుర్వమ్మ, సీహెచ్‌వో మార్తమ్మ, హెచ్‌బీ మాధురి, పిచ్చయ్య, జీవీఎన్.ప్రసాద్, ఆషావర్కర్లు, ఏఎన్‌ఎమ్‌లు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలోనూ వివక్ష

● టీడీపీ వర్గీయుల ప్రాంతానికి నిలిపివేత
● తాగునీరు ఇవ్వకుంటే కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తాం
● మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

బొల్లాపల్లి, ఫిబ్రవరి 27: మండలంలోని నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో ప్రతి ఇంటికి తాగునీరు సరఫరా చేయాలని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మంగళవారం మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జీవీ ఆంజనేయులు, జనసేన పార్టీ నియోజక వర్గ సమన్వయ కర్త కొణిజేటి నాగ శ్రీను రాయల్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలందరికీ తాగునీరు అందించాల్సి ఉండగా అధికార పార్టీ నాయకులు కొందరు వివక్షత చూపుతూ టీడీపీ వర్గీయులు నివాసం ఉండే బజార్లకు నీటి సరఫరా ఇవ్వబోమంటూ ట్యాంకర్లను నిలిపి వేయటం దుర్మార్గం అన్నారు. వినుకొండ నియోజకవర్గంలో ఇంటింటికీ తాగునీటి కుళాయిలు వేసి బుగ్గవాగు రిజర్వాయర్ నుంచి స్వచ్ఛమైన తాగు నీరు సరఫరాకు టీడీపీ హయాంలో రూ.640 కోట్లు నిధులను తీసుకువచ్చినట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఇంటింటికి కుళాయి వేస్తానని, వరికపుడిసెల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి శాశ్వతంగా తాగు, సాగు నీటి సమస్యను పరిష్కరిస్తానని, ప్రాజెక్టు నిర్మాణం చేపట్టలేక పోతే తాను మీకు ముఖం చూపించనని చెప్పి ప్రజలను మోసం చేశాడన్నారు. గత ఏడాది వినుకొండలో జరిగిన సభలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ బొల్లాపల్లి చెరువుకు మూగచింతలపాలెం డీప్ కట్ నుంచి పైపులైన్ వేయించి సాగర్ జలాలతో నింపి సమస్య పరిష్కారానికి రూ.12 కోట్లు నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చి నెరవేర్చకుండా మండల ప్రజలను మోసం చేశాడన్నారు. తాగు నీరు లేక బొల్లాపల్లి మండలంలోని ప్రజలు వలసలు పోయే పరిస్థితి నెలకుందన్నారు. ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు కమిషన్లకు కక్కుర్తిపడి వాటర్ గ్రిడ్ పథకాన్ని అడ్డుకున్నారన్నారు. తాగునీటి సరఫరాలో అధికార పార్టీ వివక్షతను వీడాలని, అటువంటి వ్యక్తులపై అధికారులు కఠినచర్యలు తీసుకోవాలని తాగు నీరు ఇంటింటికీ అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఖాళీ కుండలను పగల గొట్టారు. ఇన్‌చార్జ్ ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు జరపాల గోవిందు నాయక్, పెమ్మసాని నాగేశ్వరరావు, హనుమా నాయక్, కోటా నాయక్, వెంకటేశ్వరరెడ్డి, మన్నెయ్య, రంగయ్య, నారాయణ, బాబూరావు, వెలగాల బాదరయ్య, అజీజ్, గోవిందరాజులు, శ్రీనివాసరావు, షేక్ ఖాశిం, పోకా వెంకటరావు, మంగా బాయి, రాపర్ల జగ్గారావు, బత్తుల గోవిందరాజులు, పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.



ఎంపీడీవో కార్యాలయం వద్ద ఖాళీ బిందెలతో టీడీపీ, జనసేన ధర్నా

ముస్లిం మైనార్టీలపై వైసీపీ నేత దౌర్జన్యం

● వడ్డిముక్కలలో పర్యటించిన టీడీపీ, జనసేన నిజనిర్ధారణ కమిటీ

పొన్నూరుటౌన్, ఫిబ్రవరి27: వడ్డిముక్కల గ్రామంలో ముస్లిం మైనార్టీలపై స్థానిక వైసీపీ నాయకుడే దౌర్జన్యాలు చేశాడని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి మహ్మద్ మోసిన్ అన్నారు. మంగళవారం వడ్డిముక్కల గ్రామంలో టీడీపీ నిజనిర్ధార కమిటీ, జనసేన నాయకులు పర్యటించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి మోసిన్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ గని, జనసేన నాయకులు ఆధ్వర్యంలో గ్రామంలో పర్యటించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మోసిన్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన వైసీపీ నాయకుడు చింతగుంట నాగభూషణరావు అతని కుమారుడు ముస్లిం మైనార్టీలపై దౌర్జన్యానికి దిగాడని ఆరోపించారు. నడక దారి వ్యవహారంలో ఈ ఘటన జరిగిందన్నారు. దారి మూసివేతపై స్థానిక ముస్లింలు పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోలేదన్ని ఆరోపించారు. ఈ విషయమై రూరల్ ఎస్ఐకి గ్రామస్తులు ఫిర్యాదు చేస్తే పోలీసులు కూడా చర్యలు చేపట్టలేదన్నారు. ఈ అంశాన్ని టీడీపీ నాయకత్వం, ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ అహ్మద్ ఖాన్, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పఠాన్ ఫిరోజ్ ఖాన్, జనసేన పట్టణ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, మండల అధ్యక్షుడు నాగిశెట్టి సుబ్బారావు, షేక్ బాజీ సాహెబ్, సిల్లార్ బాషా, జానీ బేగ్, జాషా, ఇస్మాయిల్, హజరత్ అలీ, కరిముల్లా బాజీ, పఠాన్ ఫైజుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



వడ్డిముక్కల గ్రామంలో స్థానిక ముస్లింలతో మాట్లాడుతున్న నాయకులు

గుంటూరు మిర్చియార్డులో ధరలు ఇలా...

గుంటూరు, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 1,56,917 టిక్కీల మిర్చి విక్రయానికి రాగా అందులో 1,40,541 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ జాయింట్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డులో 1,19,436 టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			సూపర్ 10	13000	16700
334	1000020400		నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
నెంబరు. 5	10500	19000	తేజ	9000	21000
273	12500	19500	బ్యాడిగి	10000	20000
341	9000	20000	దేవనూరుడీలక్స్	9500	20000
4884	13700	18000	తెల్లకాయలు	5000	12500

విద్యుదాఘాతంతో బాలుడి మృతి

చిలకలూరిపేట, ఫిబ్రవరి 27: విద్యుత్ షాక్‌తో బాలుడు మృతి చెందిన ఘటన పట్టణంలోని మద్దినగర్‌లో మంగళవారం జరిగింది. షేక్ అబూబాకర్(11) అనే బాలుడు మంచినీటి కోసం అతని గృహంలోని విద్యుత్ మోటారును స్విచ్ ఆన్ చేయబోయి విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్టు బంధువులు తెలిపారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా ఆ కుటుంబానికి మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. అలాగే వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మల్లెల రాజేష్ నాయుడు కుటుంబానికి మరో రూ.10వేలు సాయం అందజేశారు.

లభ్యం కాని రెండు మృతదేహాల ఆచూకీ

చిలకలూరిపేట, ఫిబ్రవరి 27: పట్టణంలో ఇటీవల రెండు వేర్వేరు సందర్భాల్లో మృతి చెందిన ఇద్దరు వృద్ధుల ఆచూకీ తెలపాలని పట్టణ పోలీసులు మంగళవారం కోరారు. నరసరావుపేట రోడ్డులో పోలిరెడ్డిపాలెం వద్ద 65 సంవత్సరాల వయస్సు గల ఒక వ్యక్తి స్పృహ కోల్పోయి పడి ఉండగా అతడిని చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించటం జరిగిందని తెలిపారు. ఐతే అతడి ఆచూకీ తెలియ రాలేదన్నారు. వేరొక ఘటనలో స్థానిక కళామందిర్ సెంటర్‌లో దడబడ అంజయ్య(68) అనారోగ్యంతో చని పోగా అతడిని చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని తెలిపారు. మృతదేహాన్ని తీసుకోవటానికి ఎవ్వరూ రాలేదని పేర్కొన్నారు. ఈ ఇద్దరి ఆచూకీ తెలిసిన వారు పట్టణ పోలీసు స్టేషన్‌కు తెలియ జేయాలని కోరారు.

సమన్వయంతో ముందడుగు

● పిడుగురాళ్లలో ప్రముఖులతో యరపతినేని భేటీ

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 27: గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మంగళవారం రాత్రి పిడుగురాళ్లలోని ప్రముఖులను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. యరపతినేనిని ఆ నేతలు కూడా ఆప్యాయంగా ఆహ్వానించడంతో పాటు కుశల ప్రశ్నలతో పలకరించారు. రేపటి ఎన్నికలలో టీడీపీ, జనసేన గెలుపునకు మనమందరం ఒక కుటుంబంలా కలిసిమెలిసి ఉందామని, చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేద్దామని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు జానపాడుకు చెందిన ప్రముఖ నేత వున్నం నరసింహారావును కోరారు. మీ గౌరవాన్ని పెంచే విధంగా అన్నింటా ప్రాధాన్యం కల్పిస్తామని యరపతినేని శ్రీనివాసరావు, వున్నం నరసింహారావుతో చెప్పారు. పిడుగురాళ్లలో మంగళవారం రాత్రి యరపతి నేని, నరసింహారావుతో పాటు ఆయన తనయుడు, ప్రముఖ వైద్యులు వున్నం నాగ మల్లికార్జునరావును కలిశారు. ఈ భేటీలో పలు అంశాలకు నరసింహారావు, డాక్టర్ నాగమల్లికార్జునరావులు సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే అభ్యర్థిగా యరపతినేని నిని, ఎంపీ అభ్యర్థిగా లావు శ్రీకృష్ణదేవరాయలును, పార్టీని బలపరచడం మనంద రి ధ్యేయం, చంద్రబాబును ముఖ్యమంత్రిగా, రాష్ట్రంలో టీడీపీని అధికారంలోకి తెచ్చేందుకు మనవంతు కృషి చేద్దామని చర్చకు వచ్చినట్లు తెలిసింది.



వున్నం నరసింహారావు, డాక్టర్ నాగమల్లికార్జునరావుతో చర్చిస్తున్న యరపతినేని తదితరులు

ఖరీదైన వాహనాలే టార్గెట్

● ఆంధ్రా నుంచి వచ్చి తెలంగాణలో చోరీలు..
● అరెస్ట్ చేసిన పోలీసులు
● నాలుగు బుల్లెట్ బైక్‌లు, ఒక హీరో బైక్ స్వాధీనం

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చి నగరంలో ఖరీదైన వాహనాలను దొంగిలిస్తున్న ముఠాను సుల్తాన్ బజార్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి ఐదు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఈస్ట్‌జోన్ డీసీపీ రావుల గిరిధర్ వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన జి.రామాంజనేయులు(21), గోగుల గోపాలకృష్ణ(20), షేక్ కసినపల్లి బాషా(24)లు ఒక ముఠాగా ఏర్పడి తెలంగాణాలోని పలు ప్రాంతాల్లో ఖరీదైన బైక్‌లను దొంగిలించేవారు. గత ఏడాది అక్టోబర్‌లో హైదరాబాద్ గోపాలపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక బైక్‌ను, నవంబర్‌లో అఫ్జల్‌గంజ్ పీఎస్ పరిధిలో మరోబైక్‌ను దొంగిలించి గుంటూరుకు తరలించారు. ఈనెలలో సూర్యాపేట టూ టౌన్ పీఎస్ పరిధిలో రెండు బైక్‌లను, హైదరాబాద్ సుల్తాన్‌బజార్ పరిధిలో ఒక బైక్‌ను దొంగిలించి మహాత్మాగాంధీ బస్‌స్టేషన్(ఎంజీబీఎస్) పార్కింగ్‌లో పార్క్ చేశారు. మూడు రోజుల క్రితం గుంటూరు నుంచి మిగతా రెండు బైక్‌లను విక్రయించేందుకు నగరానికి తీసుకుచ్చి ఎంజీబీఎస్‌లో పార్క్ చేశారు. వీటిని అమ్మేందుకు రెండు బుల్లెట్ బైక్‌లపై ముగ్గురు నిందితులు మంగళవారం కాచిగూడ ఎక్స్‌రోడ్ మీదుగా కింగ్ కోఠికి వెళ్తుండగా అక్కడే తనిఖీలు చేస్తున్న సుల్తాన్‌బజార్ పోలీసులు వారిని ఆపారు. వారి కదలికలు అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని రెండు బుల్లెట్ బైక్‌ల నెంబర్లను పరిశీలించి దొంగిలించిన వాహనాలుగా గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా ఆంధ్రా నుంచి బస్సులో వచ్చి దొంగిలించిన వాహనాలను కింగ్ కోఠిలో అమ్మేందుకు ప్రయత్నిస్తున్నట్లు తేలింది. దీంతో ఐదు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు.



నిందితులు, వారు దొంగిలించిన వాహనాలతో పోలీసులు

డిప్యూటీ కలెక్టర్ల బదిలీలు

గుంటూరు, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రక్రియలో భాగంగా డిప్యూటీ కలెక్టర్లను ప్రభుత్వం మంగళవారం బదిలీ చేసింది. కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏ రవీంద్రరావుని నందిగామ ఆర్డీవోగా, గంగరాజు మరినని కేఆర్‌ఆర్‌సీ డిప్యూటీ కలెక్టర్గఆ పోస్టింగ్ చేసింది. కేఆర్‌ఆర్‌సీ పల్నాడు ఎస్‌డీసీటీ అజయ్‌కుమార్‌ని గుంటూరు పౌరసరఫరాల విజిలెన్స్ విభాగం ఎస్‌డీసీగా నియమించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు వెలువడ్డాయి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.90 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	155, 164,175
చికెన్ విత్ స్కిన్	300.00
చికెన్ స్కిన్ లెస్	310.00

పల్నాడు వార్తలు

రెండో వార్డులో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీ

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 27: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తోనే అన్నివర్గాలకు రక్షణ కలుగుతుందని టీడీపీ నాయకులు తెలిపారు. పట్టణ పరిధిలోని 2వ వార్డులో మంగళవారం రాత్రి బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీపీ పాలనలో జరుగుతున్న అరాచకాల ను వివరించడంతో పాటు చంద్రబాబు, జనసేన ఉమ్మడి ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి ఇంటికి చేకూరే లబ్ధిని వివరిస్తూ భవిష్యత్‌కు గ్యారంటీ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అమీర్‌అలి, వడ్డవల్లి సాంబశివరావు, బొల్లా శ్రీను, వున్నం సురేష్, నల్లపాటి నెహ్రూ, జొన్నలగడ్డ శ్రీను, ముప్పాళ్ల సాంబయ్య, కుంచపు నాగలింగేశ్వరరావు, చిరుమామిళ్ల వెంకటనర్సయ్య, యామని వెంకటరావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు చల్లగుండ్ల సీత, కోయ హనుమాయమ్మ, రావి వెంకటరమణ, తదితరులున్నారు.

శ్మశాన స్థలాన్ని వదల్లేదు....!

● విచారణ చేపట్టాలని కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే 'కాసు'

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 27 : అద్దంకి-నార్కెట్‌పల్లి హైవే రోడ్డు పక్కన బ్రాహ్మణ పల్లి వద్ద రూ.5 కోట్ల విలువైన స్థలాన్ని, శ్మశాన స్థలాన్ని వదల్లేదు అనే శీర్షికతో మంగళవారం 'ఆంధ్రజ్యోతి' పత్రికలో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించినా, అన్యాక్రాంతం చేసినా సహించవద్దని ఎమ్మెల్యే కాసు కలెక్టర్‌ను కోరారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కార్యాలయంలోనే నివేదిక

బ్రాహ్మణపల్లి సమీపంలో శ్మశాన స్థలం ఆన్‌లైన్‌లో చేర్చడం, అన్యాక్రాంతానికి సంబంధించి పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని కలెక్టర్ కార్యాలయ ఆదేశాల మేరకు గురజాల ఆర్డీవో కార్యాలయ అధికారులు స్పందించారు. దాతలు రాసిన డాక్యుమెంట్ ప్రకారం వాళ్ల పేర్లు ఆన్‌లైన్‌లో లేకుండా ఎలా వున్నాయో, మరి కొన్ని పేర్లు ఎలా చేరాయో.... అనే అంశంపై నివేదిక ఇవ్వాలని కోరడంతో స్థానిక రెవెన్యూ కార్యాలయ అధికారులు కార్యాలయంలోనే నివేదిక తయారు చేసి ఇచ్చే పనిలో నిమగ్నమైనట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాలంటే క్షేత్రస్థాయిలో పర్యటించి దాతలు, గ్రామస్తుల సమక్షంలో విచారణ చేస్తే అసలు అక్కడ సత్రం వున్నదా? లేదా? ఆ భూమి స్వరూపం ఏమిటనే విషయాలు తెలుస్తాయి కాని, కార్యాలయాల్లో నివేదిక ఎలా తయారు చేస్తారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

ఉత్తమ కార్యదర్శిగా రత్నం


ఉత్తమ సేవా పథకం అవార్డు అందుకుంటున్న కేశానుపల్లి సచివాలయ కార్యదర్శి రత్నం

దాచేపల్లి, ఫిబ్రవరి 27 : సచివాలయ ఉత్తమ కార్యదర్శిగా కేశానుపల్లి గ్రామ కార్యదర్శి నాగెండ్ల రత్నం మంగళవారం జిల్లా పరిషత్ అధికారుల నుంచి ప్రశంసా పత్రం అందుకున్నారు. గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన సభలో ఉమ్మడి గుంటూరు జిల్లా అధికారులు రత్నంకు ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణలో మెరుగైన సేవలు అందించడంతో పాటు పరిసరాల పరిశుభ్రతపై కూడా చూపిన శ్రద్ధను అధికారులు అభినందించారు. అవార్డు అందుకున్న రత్నంను సచివాలయ సిబ్బంది, తోటి కార్యదర్శులు అభినందించారు.

అనధికార వెంచర్లపై చర్యలు తీసుకోరా !

● మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్ల ప్రశ్న

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 27 : పట్టణ పరిధిలో అనధికార వెంచర్లు విచ్చలవిడిగా వేస్తున్నా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని కౌన్సిలర్లు గుర్రం అప్పిరెడ్డి, మాదాల కిరణ్, మరికొందరు అధికారులను ప్రశ్నించారు. పురపాలక సంఘ సమావేశం మంగళవారం చైర్‌పర్సన్ కొత్త వెంకట సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ అనధికార లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూనే పట్టణంలోని ప్రధాన రహదారిపై లక్షల ఖర్చు చేసి రహదారులు వేస్తున్నామని, షాపింగ్‌మాల్ నిర్వాహకులు పార్కింగ్ స్థలాలు చూపకపోవడంతో వాహనాలన్నీ రోడ్డుపైనే ఆపాల్సి రావడాన్ని చూస్తే రోడ్లు వేసింది వాళ్లకోసమా.... ప్రజల కోసమా అన్నట్టుగా ఉందని ప్రశ్నించారు. దీనికి స్పందించిన ఛైర్మన్ సుబ్బారావు అనధికార లేఅవుట్ల జాబితాను తయారు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

విద్య ద్వారానే దళితులకు ఆత్మగౌరవం

● కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ అమర్‌నాథ్

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 27 : విద్య ద్వారానే సమాజంలో పేదవర్గాలు అభివృద్ధి చెందుతారని, విద్యతో దళితులు ఆత్మగౌరవంగా ఉంటారని కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్‌నాథ్ తెలిపారు. లెనిన్‌నగర్‌లో కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన బాలబాట స్కూల్‌లో నిర్వహించిన విద్యాభివృద్ధి సామాజిక బాధ్యత అనే కార్యక్రమంలో అమర్‌నాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్కూల్ హెచ్‌ఎం పి.లత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అమర్‌నాథ్ మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన చివరి రోజు కావడంతో గురుకుల పాఠశాలలో చేరేందుకు నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థులను అప్లై చేయించి పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలని కోరారు. గురుకుల పాఠశాల మోడల్ పేపర్‌ను ఆవిష్కరించి అందరికీ ఉచితంగా పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు దయామణి, సునీత, షేక్ అబ్దుల్ రహీం, బాలబాట డీవో పాల్గొన్నారు.

ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.5 వేలు

● కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రామచంద్రారెడ్డి

మాచర్ల, ఫిబ్రవరి 27 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.5 వేలు అందిస్తామని ఆ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హామీని చూసి టీడీపీ, వైసీపీలలో వణుకు మొదలైందన్నారు. ప్రజలు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఆయన వెంట షేక్ బాబు, ఉప్పు గౌరీ తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి జగన్‌మోహన్‌రెడ్డి : ఎంపీపీ

కారంపూడి, ఫిబ్రవరి 27 : పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎంపీపీ బొమ్మిన సావిత్రి అల్లయ్య అన్నారు. మండలంలోని ఒప్పిచర్లలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఇంటికి కార్పొరేట్ వైద్యం అందించడమే వైసీపీ లక్ష్యమన్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమలో జడ్పీటీసీ షఫి, సర్పంచ్ లాజరు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రమ్య, వైద్యులు సింధుజ, అలేఖ్య, నాగ సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

పనిచేయని బోర్లు.. తాగునీటి ఇక్కట్లు

కారంపూడి, ఫిబ్రవరి 27 : పట్టణంలోని వినుకొండ రోడ్డులో గల ఒడేరాజుల కాలనీలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. రెండు రోజులుగా నీటి కుళాయిలు మూగబోయాయి. కాలనీ వాసులు తాగు నీటికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వేసవి ప్రారంభం కాకమునుపే నీటి కష్టాలు మొదలయ్యాయి. అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. దాహార్తికై ప్రజలు గొంతెండుతున్నా ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదు.


కాలనీలో పనిచేయని బోరు

అప్రకటిత విద్యుత్ కోతతో ప్రజల ఇబ్బందులు : దివ్వెల

సత్తెనపల్లి, ఫిబ్రవరి 27 : వేసవి ప్రారంభం కాక ముందే అప్రకటిత విద్యుత్ కోతతో ప్రజలు ఇబ్బందులుపడుతున్నారని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి దివ్వెల శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదే పదే విద్యుత్ చార్జీలు పెంచుతున్న ప్రభుత్వం విద్యుత్ కోత వేళలను ప్రకటించటం లేదన్నారు. విద్యుత్ చార్జీలు పెంపుపై చూపే శ్రద్ధ నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులకు అందించటం పై చూపాలని ఆయన కోరారు.

రహింతున్నీసా మృతికి సంతాపం

సత్తెనపల్లి, ఫిబ్రవరి 27 : పట్టణంలోని 29వ వార్డుకు చెందిన షేక్ రహింతున్నీసా మరణవార్తను తెలుసుకున్న గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు ఆమె గృహానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయనతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రహింతున్నీసా ఇటీవల ఆత్మహత్యా ప్రయత్నం చేసింది. చికిత్స పొందుతూ మంగళవారం గుంటూరు వైద్యశాలలో మృతి చెందింది.

ప్రజాపాలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములుకావాలి

● టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ


సమావేశంలో మాట్లాడుతున్న కన్నా లక్ష్మీనారాయణ


సత్తెనపల్లి, ఫిబ్రవరి 27 : ఎన్నికల్లో విజయ డంకా మోగించి ప్రజా పాలన తెచ్చేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని టీడీపీ ప్రజా వేదికలో మంగళవారం క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. కన్నా మాట్లాడుతూ రాష్ట్రం కోసం, బిడ్డల భవిష్యత్ కోసం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూటమి అధికారంలోకి రావటం ఎంతో అవసరమన్నారు. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ప్రజలపై భారాలు మోపుతూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో టీడీపీ నేతలు బీ.నాగేశ్వరరావు, నాదెండ్ల సత్యనారాయణ, ఆతుకూరి నాగేశ్వరరావు, రావిపాటి మధుబాబు, పోట్ల ఆంజనేయులు, నూర్ బాషా జాన్ బాబు, మార్కెట్ రాజు, రాంబో బుడే, గద్దె అప్పారావు, కట్టా రమేష్, శంకర్ నాయక్, దివ్వెల శ్రీనివాసరావు, అలా సాంబయ్య, జవ్వాజి రామ్మోహనరావు, మక్కపాటి రామచంద్రరావు, ఆరేపల్లి ఏడుకొండలు, అన్నదాసు వెంకట్రామయ్య, పచ్చా సుధీర్, ఎలినేడి శ్రీనివాస్, పగడాల శ్రీను, పురుషోత్తం నాయక్ తదితరులు పాల్గొన్నారు. టీడీపీ యాప్‌ను చురుగ్గా వినియోగి స్తూ దానిలో 10వేల పాయింట్లు సాధించిన టీడీపీ సీనియర్ నేత పోతుగంటి నరసింహారావును కన్నా, టీడీపీ ఆర్యవైశ్య నేతలు అభినందించారు.

15వ వార్డులో ఎన్నికల ప్రచారం

మాఫియా డాన్‌ను రాష్ట్రం నుంచి తరిమి కొట్టాలని టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని 15వ వార్డులో మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రశ్నించే వారిపై పోలీసు కేసులతో వేధింపులకు గురి చేస్తుందన్నారు. ప్రజలపై మోయలేని భారాలను ప్రభుత్వం మోపిందన్నారు. నకిలీ మద్యంతో సీఎం వైఎస్ జగన్, అనుచరులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. టీడీపీ మేనిఫెస్టో పథకాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి ఆయన ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. జనసేన, టీడీపీ ఉమ్మడి ప్రభుతాన్ని అధికారంలోకి తెచ్చేందుకు ప్రజలంతా ఐక్యంగా ముందుకు రావాలన్నారు. వడ్డవల్లి ఆంజనేయస్వామి దేవాలయంలో ముందుగా కన్నా పూజలు చేశారు. ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వార్డులోని మహిళలు కన్నాకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీ నేతలు ఎలినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, కన్నా నాగరాజు, పూజల వెంకట కోటయ్య, వడ్డవలి వలి, నోముల ప్రకాష్, ఎలినేడి లక్ష్మీతులసీ, శీలా సాంబశివరావు, కరేటి శ్రీనివాసరావు, కూచిపూడి కోటేశ్వరరావు, నూర్ బాషా జాన్ బాబు, డాక్టర్ పవన్ కుమార్, సైదులు, మార్కెట్ రాజు, పీ ఆంజనేయులు, ఎలినేడి శ్రీనివాస్, నాగం కార్తీక్, అంబిక, పమిడి రామ దుర్గ తదితర టీడీపీ, జనసేన నేతల, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరేపల్లి ఏడుకొండలకు సన్మానం

సత్తెనపల్లి, ఫిబ్రవరి 27 : శాలివాహనుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని శాలి వాహన సాధికార కమిటీ పల్నాడు జిల్లా కన్వీనర్ ఆరేపల్లి ఏడుకొండలుకు టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సూచించారు. కన్వీనర్‌గా నియమితులైన ఏడుకొండలు మంగళవారం పట్టణంలోని రఘురామ్ నగర్ కన్నా లక్ష్మీనారాయణను మర్యాద పూర్వకంగా కలిశారు. కన్నా, టీడీపీ నేతలు ఏడుకొండలను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు ఎలినేడి రామస్వామి, భీమినేని వందనాదేవి, టీడీపీ నేతలు పూజల వెంకట కోటయ్య, నూర్‌బాషా జానీ బాబు, నర్రా బాబూరావు ఉన్నారు.


బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీలో టీడీపీ, జనసేన నేతలు

వైసీపీని తరిమికొట్టేందుకు సంసిద్ధం కావాలి

● టీడీపీ, జనసేన నేతలు

మాచర్ల, ఫిబ్రవరి 27: ప్రజా కంటక పాలన సాగిస్తున్న వైసీపీని రాష్ట్రం నుంచి తరిమికొట్టేందుకు ప్రజలు సంసిద్ధం కావాలని టీడీపీ, జనసేన నేతలు పిలుపునిచ్చారు. పట్టణంలోని 26వ వార్డులో మంగళవారం నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీలో వారు పాల్గొని మాట్లాడారు. ఇంటింటికి తిరిగి మేనిఫెస్టోను వివరించారు. టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తారన్నారు. చెత్తపై పన్ను వేసిన పాలకులను తరిమికొట్టేందుకు అందరూ కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, యెనుముల కేశవరెడ్డి, తెలుగుయువత అధ్యక్షుడు బాబు ఖాన్, మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు నాగూర్, జానీబాషా, రసూల్, గురవారెడ్డి, జనసేన అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాద్, లక్ష్మణ్, లాలాకృష్ణ, మదీన్ తదితరులు పాల్గొన్నారు.

మాచర్లలో బ్రహ్మారెడ్డి గెలుపు ఖాయం : బాలకృష్ణ

కారంపూడి, ఫిబ్రవరి 27 : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ మాచర్ల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని టీడీపీ పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ అన్నారు. కారంపూడిలో సోమవారం రాత్రి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి టీడీపీ మేనిఫెస్టోను వివరించారు. బాలకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో హత్యలు, అరాచకాలు, రౌడీయిజం ఆగాలంటే బ్రహ్మారెడ్డిని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమలో తండా మస్తాన్ జాని, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాల్వ పేరయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోరంట్ల నాగేశ్వరరావు, తెలుగు యువత మండల కన్వీనర్ తుపాకుల చినరత్తయ్య, ఆర్యవైశ్య సంఘ నేతలు భవిరిశెట్టి పూర్ణచంద్రరావు, కాసుల శంకర్, ఎస్‌పీఆర్ కృష్ణ, పంపుల జానీ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ గ్రామ సచివాలయ కన్వీనర్‌గా శ్రీనివాసరెడ్డి

కారంపూడి, ఫిబ్రవరి 27 : మాచర్ల నియోజకవర్గ గ్రామ సచివాలయ కన్వీనర్‌గా కారంపూడి వైసీపీ నేత మేకల శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మరింత సేవలందించేందుకు కృషి చేస్తానని శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఈ మేరకు వైసీపీ నేతలు ఆయనకు అభినందనలు తెలిపారు.


పీహెచ్‌సీ చైర్మన్‌గా ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ

రెంటచింతల, ఫిబ్రవరి 27 : రెంటచింతలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా ఎంపీపీ పాముల సంపూర్ణమ్మను నియమిస్తూ డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ బీఎస్ రవి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కన్వీనర్‌గా డాక్టర్ కృష్ణారెడ్డి, సభ్యులుగా ఎంపీడీవో శంకర్‌రావు, తహసీల్దార్ ఎస్.రామమోహనరావులతో పాటు పీహెచ్‌సీ పరిధిలోని నాలుగు గ్రామాల్లోని ఒక గ్రామానికి చెందిన మహిళా సర్పంచ్ కూడా ఉంటారన్నారు.

ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్యం అందిస్తాం : ఎంపీపీ

రెంటచింతల, ఫిబ్రవరి 27 : ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకుని జగన్ ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ అన్నారు. మండలంలోని పశర్లపాడు గ్రామంలో మంగళవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 420 మందికి ఆరోగ్య పరీక్షలు చేయగా వారిలో నలుగురిని వివిధ ఆరోగ్య సమస్యల నిమిత్తం జిల్లా కేంద్రానికి రిఫర్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హసన్, వైసీపీ మండల కన్వీనర్ గొట్టం బ్రహ్మారెడ్డి, డాక్టర్లు కృష్ణారెడ్డి, వెంకయ్య, సాగర్ రాణి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ టీచర్ మృతి


ఆరోగ్యరాజు (ఫైల్)

రెంటచింతల, ఫిబ్రవరి 27 : రెంటచింతలలోని సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలో సైన్స్ టీచర్‌గా పని చేస్తున్న అందుగుల ఆరోగ్య రాజు(47) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి. ఈనెల 17న పాఠశాల సమీపంలోని పెట్రోల్ బంక్ వద్దకు ఆయిల్ పోయించడానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. వెనుక నుంచి వచ్చిన కారు బలంగా ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలైన మాస్టార్ని నరసరావుపేటలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మృతి చెందారు. సుమారు 22 సంవత్సరాల పాటు వివిధ పాఠశాలల్లో పని చేసి మంచి టీచర్‌గా గుర్తింపు పొందారు. ఈయనకు భార్య, ఇద్దరు సంతానం.రాజు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సిస్టర్ మహిత, ఇండిగో, టీచర్లు, విద్యార్థులు ఉన్నారు.

కన్నాకు వినతి పత్రం అందించిన యూటీఎఫ్ నేతలు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 27 : ఉపాధ్యాయులకు రావాల్సిన పీఆర్‌సీ, డీఏ బకాయిలు విడుదల, ఉపాధ్యాయులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేత తదితర అంశాలను టీడీపీ, జనసేన మేనిఫెస్టోలో ఉంచాలని కోరుతూ యూటీఎఫ్ నాయకులు మంగళవారం సత్తెనపల్లిలో టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణను కలసి వినతిపత్రం అందించారు. రానున్న కొత్త ప్రభుత్వం ఉద్యోగులకు సకాలంలో జీతాలు, పెన్షన్లు ఒకటవ తేదీన విడుదల చేసే అంశాలను కూడా మేనిఫెస్టోలో పొందుపరిచి న్యాయం చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలపై చంద్రబాబు నాయుడుకు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కు అవగాహన ఉందని, తాను కూడా చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తానని కన్నా తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు విజయ సారథి, చిన్నం శ్రీనివాసరావు, కిషోర్ కుమార్, రవీంద్రనాథ్ ఠాగూర్, విష్ణుమూర్తి, శేషిరెడ్డి, పొన్నా వెంకటేశ్వర్లు, రమేష్, పద్మావతి, నాగ కుమారి, అనురాధ, రజినీ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఏరియా వైద్యశాలను పరిశీలించిన కాయకల్ప బృందం

సత్తెనపల్లి, ఫిబ్రవరి 27 : సత్తెనపల్లి ఏరియా వైద్యశాలను మంగళవారం నేషనల్ హెల్త్ మిషన్‌కు చెందిన ఇద్దరు డాక్టర్లు, క్వాలిటీ కంట్రోల్ సభ్యులు పరిశీలించారు. డాక్టర్ విక్రమ్‌రెడ్డి, డాక్టర్ సురేష్‌లు వైద్యశాలలో రోగులకు అందుతున్న సేవలను పరిశీలించి రోగులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. డెలివరీలు బాగా జరుగుతున్నాయని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు వారికి తెలిపారు. లక్ష్య, ముస్కాన్ అవార్డును దక్కించుకుంటామనే ఆశాభావాన్ని ఆయన తెలిపారు. కాయకల్ప బృందం కూడా అవార్డు అందిస్తుందన్నారు. డాక్టర్లు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ కాయ కల్ప బృందాన్ని సన్మానించారు.

ప్రజలు ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలి

నకరికల్లు, ఫిబ్రవరి 27 : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలందరూ ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను వినియోగించుకోవాలని కుంకలగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లు కోరారు. నకరికల్లు మండలం చాగల్లు గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. శిబిరానికి హాజరైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ బీ.రఘు ప్రసాదు, డాక్టర్ లక్ష్మీ విజయ వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలపర్తి కృష్ణకుమారి, అలపర్తి భాస్కరరావు, కాండ్రు బిక్షయ్య, దొంతుగల రంగయ్య పాల్గొన్నారు.

ఏఎన్‌యూ ఆధ్వర్యంలో జూట్ క్రాఫ్స్ తయారీపై శిక్షణ

నకరికల్లు, ఫిబ్రవరి 27 : ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో జూట్ క్రాఫ్స్ తయారీపై శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా ఏఎన్‌యూలోని ఒకేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ఒక నెల పాటు జూట్ క్రాఫ్స్‌పై ఒక నెల శిక్షణా కార్యక్రమం ఇవ్వనున్నారు. మార్చి 1 నుంచి 31 వరకు ఈ శిక్షణ కొనసాగుతుంది. వివరాలకు 9848286477, 9494964097లో సంప్రదించాలన్నారు.

నేడు పురపాలక సంఘ సమావేశం

సత్తెనపల్లి, ఫిబ్రవరి 27 : పురపాలక సంఘ సాధారణ సమావేశం ఈ నెల 28వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు కౌన్సిల్ హాల్‌లో జరుగుతుందని మునిసిపల్ చైర్మన్ చలంచర్ల లక్ష్మీతులసీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పల్స్ పోలియోను జయప్రదం చేయాలి

సత్తెనపల్లి, ఫిబ్రవరి 27 : పట్టణంలోని మొత్తం 31 వార్డులలో మార్చి 3వ తేదీన జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని పట్టణంలోని ప్రజలంతా విజయవంతం చేయాలని పీపీ యూనిట్ డాక్టర్ అనూషా మంగళవారం కోరారు. ఆమె మాట్లాడుతూ పోలియో రహిత సమాజ స్థాపన కోసం ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలన్నారు. పల్స్ పోలియోకు సంబంధించిన కరపత్రాలను ఆమె విడుదల చేశారు. ఆమెతో పాటు ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ, డాక్టర్ ధర్మసింగ్, గల్లా రత్తయ్య పాల్గొన్నారు.

నవతరం పార్టీ అధ్యక్షుడిగా వెంకట స్వామి

సత్తెనపల్లి, ఫిబ్రవరి 27 : నవతరం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షుడిగా బక్కా వెంకట విఘ్నేశ్వరస్వామి నియమితులయ్యారు. స్వామిని నియమిస్తూ ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వుల కాపీని స్వామి విలేకరులకు అందించారు.

జై భీమ్ పార్టీ అభ్యర్థిగా విజయ కుమార్

సత్తెనపల్లి, ఫిబ్రవరి 27 : జై భీమ్ రావు భారత్ పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ అభ్యర్థిగా పట్టణానికి చెందిన జొన్నలగడ్డ విజయకుమార్‌ను ఎంపిక చేసినట్టు ఆ పార్టీ రాష్ట్ర అధినేత జడా శ్రావణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ కార్యకర్తలకు ఆర్థికసాయం

విజయపురిసౌత్, ఫిబ్రవరి 27 : మాచర్ల మండలం కొత్తపల్లికి చెందిన టీడీపీ కార్యకర్తలు అందుగుల మోషే, హిమాంసాహెబ్‌లు అనారోగ్యంతో బాధపడుతున్నారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ నేతలు మంగళవారం గ్రామానికి చేరుకొని కార్యకర్తలను పరామర్శించి ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా కార్యదర్శి రామిశెట్టి సైదారావు, శ్రీనునాయక్, శ్రీనుయాదవ్, రవి, శ్రీరాం, మూర్తి, గోపిరాజు, బ్రహ్మారెడ్డి, గొట్టిముక్కల బాబు, మద్దిగపు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ శ్రేణులు ఎన్నికలకు సిద్ధం కావాలి

● మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్

అచ్చంపేట, ఫిబ్రవరి 27 : పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఎన్నికలకు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ పిలుపు నిచ్చారు. ఆయన కార్యాలయం నుంచి నియోజక వర్గంలో వివిధ హోదాల్లో ఉన్న 1500 మంది నాయకులు, కార్యకర్తలకు మంగళవారం టెలికాన్ఫరెన్స్‌లో దిశ, నిర్దేశం చేశారు. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు సైనికుల్లా అహర్నిశలు కష్టపడి పని చేసి రాష్ట్ర భవిష్యత్‌ను అభివృద్ధి పథంలో ఉంచేందుకు పని చేయాలన్నారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపు నిచ్చారు. పార్టీలో కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు ఇస్తానని భరోసా ఇచ్చారు. సంపాదనే ధ్యేయంగా పెట్టుకొని అనుమతులు లేకుండా అక్రమమార్గంలో ఇసుక తోలుకుంటూ వందల కోట్లు సంపాదించుకున్నారని ఎమ్మెల్యే శంకరరావుపై కొమ్మాలపాటి ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టేందుకు కల్లబొల్లి మాటలు చెప్పుకుంటూ ఓటర్లను మాయ చేస్తూ కుక్కర్లు, చీరలు దొడ్డిదారిన పంపిణీ చేస్తున్నారని, ఇది ప్రజలను మోసం చేయటం కాదా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో శంఖారావం అనే కార్యక్రమం నిర్వహించటానికి వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు కలసి కట్టుగా పని చేయాలని పిలుపు నిచ్చారు. టెలికాన్ఫరెన్స్‌లో ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, మండల అనుబంధ సంఘాల్లో ఉన్న నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలి

● యూటీఎఫ్ స్వర్ణోత్సవంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు

క్రోసూరు, ఫిబ్రవరి 27 : ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. క్రోసూరులోని జై భారత్ హైస్కూల్‌లో మంగళవారం జరిగిన యూటీఎఫ్ స్వర్ణోత్సవాలు, కేవీఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషన్ ట్రస్ట్ అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్రోసూరు, అచ్చంపేట మండలాలకు చెందిన ఉత్తమ ప్రతిభావంతులైన 27 మంది ఉపాధ్యాయులను గుర్తించి వారికి కేవీఆర్ అండ్ జయలక్ష్మి ట్రస్ట్ పురస్కారాలను అందజేశారు. లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పెండింగ్ డీఏలను, ఏపీజేఎల్ఐ బకాయిలను, పీఎఫ్ సరండర్ లీవ్ బకాయిలను, పీఆర్‌సీ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పీఆర్‌సీ కమిటీ వేసినందున ఇంటీరియర్ రిలీఫ్ 30 శాతం ప్రకటించాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంపై స్పందించకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను ఆయన శాలువాలతోను, పూల కిరీటాలతోను, ప్రశంసా పత్రాలతోను సత్కరించారు. ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ అవార్డులు, పురస్కారాలు పొందిన ఉపాధ్యాయులకు మరింత బాధ్యత పెరిగినట్లుగా ఉత్సాహంతోనే పని చేయాలన్నారు. ఎంఈవో ఏకుల ప్రసాదరావు పురస్కార గ్రహీతలకు అభినందనలు తెలిపారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ యూటీఎఫ్ స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న ఈ తరుణంలో ఉపాధ్యాయులను సత్కరించుకోవటం ఆనందదాయకమన్నారు. యూటీఎఫ్ నాయకులు జీ.పార్థసారథి, బోళ్ళ నరసింహారెడ్డి, కటికల ప్రసాదరావు, ఖాజావలి, లూకా, కుంభా శ్రీనివాసరావు, వీ.శౌరిరెడ్డి, మహబూబ్ బాషా పాల్గొన్నారు.


అవార్డు గ్రహీతలతో ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజల ప్రాణాలను తోడేస్తున్న జగన్

● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరి

సత్తెనపల్లి, ఫిబ్రవరి 27 : కల్తీ, నాసిరకం మద్యం ద్వారా ప్రజల ఆరోగ్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చెలగాట మాడుతున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక కొత్త బ్రాండ్స్ పేరుతో మద్యం అమ్ముతూ ప్రజల ప్రాణాలను గాలిలో కలిపేస్తున్నారన్నారు. ఇప్పటికే నాసిరకం మద్యం తాగిన వారిలో లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని అనారోగ్యాలతో ఆస్పత్రి పాలయ్యారన్నారు. 30 వేల మంది ప్రాణాలు కోల్పోవటంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. రాష్ట్రంలో నాలుగు లక్షల బెల్టు షాపులు, మొబైల్ షాపులు పెట్టించి ప్రజల రక్త మాంసాలతో జగన్ వ్యాపారం చేస్తున్నారన్నారు. జగన్ అవినీతి కోసమే మద్యం షాపుల్లో నగదు పేమెంట్ చేస్తున్నారని ఆరోపించారు. మద్యం రేట్లను మూడు రెట్లు పెంచి తన 57 నెలల పరిపాలనలో సుమారు రూ 2 లక్షల కోట్ల నాసిరకం మద్యం విక్రయించి వాటి ద్వారా లక్షల కోట్లు ఆదాయాన్ని జగన్ పోగు చేసుకున్నాడని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం 15 సంవత్సరాల పాటు మద్యం ఆదాయం తాకట్టు పెట్టి నాలుగు లక్షల కోట్ల రూపాయలు అప్పు తెచ్చిందన్నారు. నాసిరకం మద్యంతో పాటు గంజాయి, డ్రగ్స్ బారిన పడ్డ యువత నిర్వీర్యం అయిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే విడతల వారీగా మద్య నిషేధం చేస్తామని చెప్పి మాట తప్పిన ముఖ్యమంత్రి జగన్‌కు రానున్న ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. మద్యం అక్రమ వ్యాపారం మొత్తం జగన్, పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి సిండికేట్ ద్వారానే జరుగుతుందన్నారు. మహిళల మాంగల్యాలు మంట కలవకూడదంటే ఎన్నికల్లో జగన్‌ను గద్దెదించి టీడీపీ, జనసేన ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు.

వైకుంఠపురం ఆలయంలో ఎంపీ కృష్ణదేవరాయలు పూజలు


శ్రీకృష్ణదేవరాయలను ఆశీర్వదిస్తున్న అర్చకులు

అమరావతి, ఫిబ్రవరి 27: నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మంగళవారం మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వైకుంఠపురంలోని వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీ పేరున ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి ఆశీర్వచనం చేశారు. అనంతరం మండల పరిధిలోని పలువురు టీడీపీ, జనసేన నాయకులు ఎంపీని కలిశారు. నాయకులతో శ్రీకృష్ణదేవరా యలు మాట్లాడుతూ టీడీపీ, జనసేన నాయకులు సంయుక్తంగా పని చేసి టీడీపీ, జనసేన గెలుపునకు కృషి చేయాలని కోరారు. అనంతరం ఎండ్రాయి గ్రామంలోని ఉగ్ర ఏకాంబరేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయల పేరు మీద ఆలయ అర్చకుడు ఘంటసాల చంద్రమౌళి పూజలు నిర్వహించి ఆశీర్వచనం చేశారు.

గ్రామ సచివాలయాలను తనిఖీ చేసిన మండల పరిషత్ అధికారులు

క్రోసూరు, ఫిబ్రవరి 27 : మండల పరిషత్ అధికారులు మంగళవారం మండలంలోని పీసపాడు, అందుకూరు గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు. కార్యాలయాల్లోని రికార్డులను పరిశీలించారు. సిబ్బంది పని తీరు మెరుగుపరుచు కోవాలని ఆదేశించారు. అందుకూరు యూపీ పాఠశాలలో 7, 8 తరగతుల విద్యార్థులతో మాట్లాడారు. గ్రామంలో జరుగుతున్న వైద్య శిబిరాన్ని పరిశీలించారు. తనిఖీల్లో ఎంపీడీవో రమణారావు, ఈవోఆర్డీ శివరామయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వాసవి క్లబ్ మండల అధ్యక్షుడిగా వీరవల్లి లక్ష్మీశ్రీనివాసరావు

అచ్చంపేట, ఫిబ్రవరి 27 : అచ్చంపేటలో వాసవి క్లబ్ మండల సమావేశం మంగళవారం జరిగింది. మండల అధ్యక్షుడిగా వీరవల్లి లక్ష్మీశ్రీనివాసరావు, కార్యదర్శిగా భవిరిశెట్టి రవికుమార్, ట్రెజరర్‌గా కొత్తమాసు కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు క్లబ్ సభ్యులు తెలిపారు. జిల్లా గవర్నర్ కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం విచ్చేసి నియామక పత్రాలను అందజేశారు. జిల్లా వైస్ గవర్నర్ నూరె వెంకట కోటిలింగం, క్యాబినెట్ ట్రెజరర్ తవ్వా నాగమల్లేశ్వరరావు, జిల్లా అధికారి గిరి, పార్థసారథి, కొప్పురావూరి మురళీ, శేషగిరిరావు, కట్టమూరి అప్పారావు పాల్గొన్నారు.

చెరుకుంపాలెంలో ఉచిత మెడికల్ క్యాంపు

అచ్చంపేట, ఫిబ్రవరి 27 : మండలంలోని చెరుకుంపాలెం గ్రామంలో మంగళవారం మెడికల్ క్యాంపు నిర్వహించినట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య విస్తరణ అధికారి పీ వెంకటరావు తెలిపారు. 375 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో వంద మందికి కళ్ళజోళ్ళు అవసరమని తెలిపారు. డాక్టర్ ఇన్నారావు, డాక్టర్ సుమిత్ర, డాక్టర్ సుస్మిత రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. జడ్పీటీసీ తుమ్మా విజయ ప్రతాపరెడ్డి, ఎంపీపీ భూక్యా రజిని బాయి, గ్రామ సర్పంచ్ చింతగుంట్ల అనురాధ, ఎంపీటీసీ సుంకర సీతమ్మ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పల్నాడు వార్తలు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లోతేటి శివ శంకర్

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

● కలెక్టర్ లోతేటి శివశంకర్

నరసరావుపేట లీగల్, ఫిబ్రవరి 27: మహిళలు, యువతులు, విద్యార్థినులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో మంగళవారం భేటీ బచావో, భేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ బాలల హక్కులను పరిరక్షించే విధంగా ప్రభుత్వ శాఖలు ప్రణాళికాయుతంగా అడుగులు వేయాలన్నారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ కమిటీ మీటింగ్ కూడా నిర్వహించారు. భేటీ బచావో, భేటీ పడావో కార్యక్రమానికి అనుసంధానమై ఉన్న వివిధ పథకాల గురించి మహిళలకు వివరించారు. సమాజంలో ఒకరు లేదా ఇద్దరు చట్టంపై భయం లేకుండా వైవిధ్యమైన ఆలోచనలతో ఆడ పిల్లలపై చేసే అరాచకాలు చూస్తున్నామన్నారు. అనేక సంఘటనలు సమాజానికి మరకగా ఉన్నాయన్నారు. మార్చి 8వ తేదీలోగా ఐసీడీఎస్ ప్రణాళికాబద్ధంగా తయారు చేసుకునేందుకు జిల్లా కలెక్టర్ అవకాశం ఇచ్చారని మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమారాణి తెలిపారు.

సమావేశంలో జువనైల్ చట్టం గురించి శ్రీనివాస్, రాజకుమారి తదితరులు పలు చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పోలీసు, డీఆర్‌డీఏ, స్కిల్‌డెవలప్‌మెంట్, రిజిస్ట్రేషన్ శాఖ, సర్వశిక్ష అభియాన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పిస్తున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ తదితరులు, ఇన్‌సెట్‌లో గొంది కృష్ణకుమారి (ఫైల్ ఫొటో)

స్త్రీల, ప్రసూతి వైద్యురాలు కృష్ణకుమారి కన్నుమూత

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 27: నరరావుపేట పట్టణంలో స్త్రీల ప్రసూతి వైద్యురాలు డాక్టర్ గొంది కృష్ణకుమారి మంగళవారం కన్నుమూశారు. 1980, 1990 దశకాలలో స్త్రీల వైద్యనిపుణులుగా నరసరావుపేట, పల్నాడు, ప్రకాశం జిల్లాలో పేరొగడించారు. గొంది కృష్ణకుమారి భౌతికకాయాన్ని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ పువ్వాడ సూర్యనారాయణ, డాక్టర్ నాగోతు ప్రకాష్, డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కడియాల తాండవ కృష్ణ తదితరులు నివాళులర్పించారు.

స్వచ్ఛ సంకల్పానికి మూడు అవార్డులు

రొంపిచర్ల, ఫిబ్రవరి 27: మండలంలోని రొంపిచర్ల, ఆరేపల్లి, కొనకంచివారిపాలెం గ్రామాలకు చెందిన పలువురికి జగనన్న స్వచ్ఛ సంకల్పం అవార్డులను మంగళవారం ప్రకటించారు. కొనకంచివారిపాలెం సర్పంచ్ పొనుగోటి నాసరరావు, ఆరేపల్లి పంచాయతీ కార్యదర్శి సాయి రమ్య, రొంపిచర్ల గ్రీన్ అంబాసిడర్ అంజిలు ఈ అవార్డులను అందుకున్నారు. గుంటూరులోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ అవార్డులను ఎంపిక చేశారు. జిల్లా పరిషత్ అసిస్టెంట్ సీఈవో మోహనరావు చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకున్నారు.

నేటి బాలలే రేపటి పారిశ్రామికవేత్తలు: డీఈవో

నరసరావుపేట కల్చరల్, ఫిబ్రవరి 27: నేటి బాలలే రేపటి పారిశ్రామికవేత్తలని పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం స్థానిక మునిసిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్‌సీఈఆర్‌టీ, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన ఎంటర్‌ప్రెన్యూరియల్ మైండ్‌సెట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం జిల్లాస్థాయి ఎక్స్‌పో కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఉపాధి అవకాశాలు, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఉపయోగపడే 21వ శతాబ్దపు నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలన్నారు. అనంతరం ఆయన ఎక్స్‌పోలో విజేతలుగా నిలిచిన పాఠశాల విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. కాగా పది పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ ఎక్స్‌పోలో తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. వీటిలో బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల (అమరావతి) ప్రథమస్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తూబాడు) ద్వితీయ స్థానం పొందాయి. ఈ రెండు ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి ఎక్స్‌పోకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఎక్స్‌పోకు న్యాయనిర్ణేతలుగా కె.చిట్టెమ్మ, ఒ.సాంబయ్య, మధుకుమార్‌లు వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ సతీష్, కోఆర్డినేటర్ టి.పద్మ, ఉపాధ్యాయులు బీవీ హెచ్ రఘురామ్, కె.నాగపావని, డి.లక్ష్మీ, రాఘవా, కిరణ్, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ ఆఫీసర్, క్యాడెట్‌కు ఘనసత్కారం

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 27: ఎస్ఎస్ఎన్ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ ఆఫీసర్ బీఎస్ఆర్‌కే రాజు, ఎన్‌సీసీ క్యాడెట్ కే ఏడుకొండలను మంగళవారం చీరాలలో ఘనంగా సత్కరించారు. ఇరువురు న్యూఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న సందర్భంగా 23వ బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సునీల్ గౌతమ్ ఆధ్వర్యంలో సన్మానం జరిగింది. కార్యక్రమంలో 23 ఆంధ్ర బెటాలియన్ సుబేదార్ మేజర్ సుదేష్‌కుమార్, సుబేదార్ ముఖేశ్‌కుమార్, అవర్ సింగ్, బాబుసింగ్ బాటి, సర్వేందర్‌సింగ్, నాయక్ సుబేదార్ రేఖారాయ్, బీహెచ్ ఎం రమేష్, హవల్‌దార్ వెంకటేషన్‌కుమార్, మరుమ్మ, దీపక్‌కుమార్, వీరేశ్, విజయ్, లక్ష్మి, ఏడుకొండలు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సొంతపార్టీ వారిని పార్టీలోకి ఆహ్వానించడం హాస్యాస్పదం

● వైసీపీలో చేరికలపై పొట్లూరు టీడీపీ నాయకుల విమర్శ

పొట్లూరు (శావల్యాపురం) ఫిబ్రవరి 27: సొంతపార్టీ వారికే కండువాలు కప్పి కొత్తగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లుగా వైసీపీ నాయకులు చేసుకొంటున్న అసత్య ప్రచారాలు హాస్యాస్పదంగా ఉన్నాయని మండలంలోని పొట్లూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మంగళవారం విమర్శించారు. వారు మాట్లాడుతూ పొట్లూరు వడ్డెర కాలనీలో టీడీపీకి చెందిన 40కుటుంబాలు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సమక్షంలో వైసీపీలోకి చేరినట్లుగా నాయకులు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని, కొత్తగా పార్టీలో చేరినట్లుగా చెబుతున్న వారంతా ఎప్పటి నుంచో వైసీపీలోనే ఉన్నారని, వారు మరలా కొత్తగా పార్టీలో చేరడమేమిటని ప్రశ్నించారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ తరఫున పంచాయతీ వార్డుమెంబర్‌గా గెలిచి ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్న బండారు ఆంజనేయులును కూడా పార్టీలో చేరినట్లుగా చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఒకసారి 20కుటుంబాలు చేరాయని పెట్టడం, ఎమ్మెల్యే మాట్లాడిన తర్వాత దాన్ని 40 కుటుంబాలని మార్చడం వారి అసత్య ప్రచారాలకు నిదర్శనమన్నారు.

దొండపాడు చెరువులో చేపలు స్వాహా



చేపలను తరలించేందుకు చెరువు వద్ద ఏర్పాటుచేసిన భారీ గుడారాలు, తరలించేందుకు బాక్సుల్లో సిద్ధంగా ఉన్న చేపలు

● 2023 జూన్ నాటికి ముగిసిన లీజు
● లీజు డబ్బులు చెల్లించకుండా నేతల అండదండలతో చేపల తరలింపు
● పట్టించుకోని అధికారులు

వినుకొండ టౌన్, ఫిబ్రవరి 27: మండలంలోని దొండపాడు చేపలచెరువులో లీజు కాలం ముగిసినప్పటికీ అనుమతులు లేకుండా కోట్ల రూపాయల విలువ చేసే మత్స్య సంపదను కొందరు తరలించడంపై గ్రామస్థులు అధికారులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాలను పరిశీలిస్తే.. వినుకొండ నియోజకవర్గంలోని దొండపాడు చెరువు చేపలకు పెట్టింది పేరు. అనతికాలంగా సొసైటీ ఆధ్వర్యంలో చేపల పెంపకం చేపట్టడం పరిపాటి. 2023 జూన్ నాటికి సొసైటీ సభ్యుల లీజు ముగిసింది. కొందరు పాలకుల అండదండలతో చెరువులో ఉన్న చేపలపై కన్నువేసి అక్రమంగా తరలించారు. మంగళవారం సుమారు కోటి రూపాయలు విలువ చేసే చేపలను గుట్టుచప్పుడు కాకుండా తరలించారు. ఈ విషయంపై జిల్లా మత్స్యశాఖ అధికారి సంజీవరావును వివరణ కోరగా గత సంవత్సరం జూన్ నాటికి సొసైటీ సభ్యుల లీజు కాలం ముగిసిందని, ఇప్పటివరకు ఎవరూ రూపాయి చెల్లించలేదని, లీజు చెల్లించేవరకు చేపలు పట్టరాదని స్థానిక ఎఫ్‌డీవోను చెరువు వద్దకు పంపించడం జరిగిందని తెలిపారు.

నాసిరకం మద్యంతో పేద కుటుంబాలను చిన్నాభిన్నం చేసిన జగన్

టీడీపీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడియాల

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 27: జగన్ నాసిరకం మద్యంతో పేదల కుటుంబాలను సీఎం జగన్ చిన్నాభిన్నం చేశారని టీడీపీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వేంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. మద్యనిషేధం అమలు చేస్తానని హామీఇచ్చి గద్దెనెక్కిన జగన్, ఆహామీని అమలు చేయలేక మాటతప్పి మడమ తిప్పాడని అన్నారు. జగన్ చేపట్టిన నాసిరకం మద్యం వల్ల రాష్ట్రంలో సుమారు 35లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని ఆసుపత్రుల పాలయ్యారని, వారిలో సమారు 30 వేల మంది ప్రాణాలు కోల్పోగా, వారి కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మద్యం రేట్లను పెంచి, నాసిరకం మద్యం సరఫరా చేసి దాదాపు రూ.2లక్షల కోట్లు అక్రమంగా సంపాదించి తాడేపల్లి ప్యాలెస్‌కి తరలించారన్నారు. నాసిరకం మద్యం, గంజాయికి అలవాటు పడిన యువత నిర్వీర్యం అయిందని, మరోవైపు అత్యాచార ఘటనలు, నేరాలు పెరిగిపోయాయన్నారు. రాబోయే 15 ఏళ్లపాటు మద్యం ఆదాయం తాకట్టుపెట్టి రూ.40 వేల కోట్లు అప్పుతెచ్చి తాడేపల్లిలో దాచుకున్నారని, వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో 4లక్షల బెల్టుషాపులు, మొబైల్ మద్యం షాపులు పెట్టించి ప్రజల రక్తమాంసాలతో మద్యం వ్యాపారం చేస్తున్నారని అన్నారు. మద్యం దుకాణాల నగదు లావాదేవీలు మాత్రమే చేస్తున్నారని, డిజిటల్ పేమెంట్స్ ఎందుకు అనుమతించటం లేదని ప్రశ్నించారు. అవినీతి కోసమే నగదు పేమెంట్స్ చేస్తున్నారనీ, నాసిరకం మద్యంలో ఒక్క జగన్ మాత్రమే రూ.లక్షకోట్ల కమిషన్ కొట్టేశారని, మిగతా వైసీపీ నేతలు వేల కోట్లు కొట్టేశారని విమర్శించారు. మద్యం అక్రమ వ్యాపారం మొత్తం జగన్ మోహన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి సిండికేట్ ద్వారానే జగరుతుందని, మద్యం మహమ్మారికి వీరే బాధ్యులన్నారు. ఈ నాసిరకం మద్యం మహమ్మారి పోవాలంటే మహిళల మాంగల్యాలు మంట కలవకూడదంటే జగన్ పోవాలి, చంద్రన్నే రావాలని అన్నారు.



ఫౌండేషన్ తొలగించి చదునుచేసిన ప్లాట్‌ను పరిశీలిస్తున్న సీఐ సాంబశివరావు

మిద్దెబావి స్థలాల పరిశీలన

వినుకొండ టౌన్, ఫిబ్రవరి 27: పట్టణంలో కొండకింద ఏర్పాటుచేసిన మిద్దెబావి స్థలాలకు రక్షణ లేకుండా పోయింది. హస్తినాపురం సమీపంలో గత 15సంవత్సరాల క్రితం ఫౌండేషన్ వేసిన ప్లాట్‌ను అక్రమార్కులు గుట్టుచప్పుడు కాకుండా తొలగించి స్థలాన్ని చదును చేసి, ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని లబ్ధిదారులు స్పందనలో ఫిర్యాదు చేశారు. స్పందనలో వచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ సాంబశివరావు సంఘటనా ప్రాంతానికి చేరుకొని ప్రొక్లయిన్‌తో చదునుచేసిన ప్లాట్‌ను పరిశీలించారు. స్థానికంగా జరుగుతున్న పరిస్థితులపై అక్కడివారిని అడిగి తెలుసుకున్నారు. దొంగ పట్టాలు సృష్టించి ప్లాట్లు ఆక్రమించుకుంటున్నారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పట్టాలు ఉండి స్థలం ఆక్రమణకు గురై ఇబ్బందులు ఎదుర్కొంటున్న లబ్ధిదారులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

మున్సిపల్ సాధారణ సమావేశం

● 57 అంశాలపై సభ్యుల ఏకగ్రీవ తీర్మానం

వినుకొండ, ఫిబ్రవరి 27: స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో చైర్‌పర్సన్ దస్తగిరి అధ్యక్షతన మంగళవారం మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. 2024-25 సంవత్సరానికి గాను పట్టణంలో మొత్తం 57 అంశాలకు మున్సిపాలిటీ తీర్మానం చేసింది. 57అంశాలను చదివితే వినేందుకు ఓపికలేని కౌన్సిలర్లు బుక్‌లెట్‌లో అంశాలను ఆమోదించాలని కోరడంతో చైర్‌పర్సన్ అంశాలను తీర్మానం చేశారు. అనంతరం కౌన్సిలర్లు జయరావు, లక్ష్మీరెడ్డి, గంటా కాలేషా, పాపసాని బ్రహ్మయ్య వార్డులోని సమస్యలపై సభ దృష్టికితెచ్చి అధికారుల నుంచి వివరణ కోరారు. సభ్యుల యొక్క విన్నపాన్ని పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కారుమంచికి పరిశుభ్ర గ్రామపంచాయతీ పురస్కారం

కారుమంచి (శావల్యాపురం) ఫిబ్రవరి 27: ఐటీసీ సెర్ప్ ఆధ్వర్యంలో మండలాల వారీగా నిర్వహించిన ఉత్తమ పరిశుభ్ర గ్రామపంచాయతీల ఎంపికల్లో శావల్యాపురం మండలం నుంచి కారుమంచి గ్రామం ఎంపికైంది. గుంటూరులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో కారుమంచి గ్రామ పంచాయతీ కార్యదర్శి చింతా శ్రీనివాసరావు పాల్గొని జడ్పీ డిప్యూటీ సీఈవో మోహన్‌రావు, ఐటీసీ జిల్లా కోఆర్డినేటర్ పార్థసారధి నుంచి ప్రశంసాపత్రం, మెమొంటోను అందుకొన్నారు. పంచాయతీ కార్యదర్శి చింతా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంటింటికీ చెత్తసేకరణ, ఘనవ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ బాటిళ్ల అమ్మకం, చెత్తపన్ను వసూళ్ళు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను ప్రామాణికంగా తీసుకొని ఉత్తమ పరిశుభ్ర పంచాయతీగా కారుమంచిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది చెత్తపన్ను వసూళ్ళ ద్వారా రూ.3లక్షలు, వర్మి కంపోస్ట్ అమ్మకం ద్వారా రూ.35వేలు, ప్లాస్టిక్ బాటిళ్ళ అమ్మకం ద్వారా రూ.15వేలు పంచాయతీకి అదనపు ఆదాయం చేకూరిందని, పంచాయతీ నిధులతో సంబంధం లేకుండా గ్రీన్ అంబాసిడర్‌లకు వేతనాలు అందిస్తున్నామని తెలిపారు.

పోలియో చుక్కలపై అవగాహన కల్పించాలి: డీఈవో

నరసరావుపేట లీగల్, ఫిబ్రవరి 27: జాతీయ పల్స్ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని పల్నాడు జిల్లాలోని ఉప విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలందరికీ మార్చి 3వ తేదీన పోలియో చుక్కలు వేయించేలా తల్లిదండ్రులను చైతన్య పరచాలని పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. పాఠశాల అసెంబ్లీ సమయంలో విద్యార్థులకు పోలియో చుక్కల ప్రాముఖ్యతను తెలియ జేయాలన్నారు. పాఠశాల యాజమాన్యాల కమిటీ, పేరెంట్స్ టీచర్ల కమిటీలతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. తమ పాఠశాలల్లో ఆషా వర్కర్లు, మెడికల్ డిపార్ట్‌మెంట్ వారు మార్చి 3న బస్సు ఏర్పాటు చేయాలని అడిగితే సంబంధిత ప్రధానోపాధ్యాయులు సహకరించాలన్నారు. ఈ విషయంలో జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.

ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రారంభం

వినుకొండ, ఫిబ్రవరి 27: పట్టణంలోని లాయర్స్‌స్ట్రీట్‌లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని మంగళవారం యూనియన్ బ్యాంక్ పార్థసారధి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బ్యాంక్ సేవలను ప్రతిఒక్కరూ వినియోగించుకునేందుకు ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా ఆన్‌లైన్ మోసాల బారిన పడవద్దని, ఓటీపీలు ఎవరికి చెప్పవద్దని, మొబైల్‌కు వచ్చిన లింక్‌లను ఓపెన్ చేయవద్దని సూచించారు. ఏదైనా ఆర్థికమోసాలు జరిగినట్లయితే బ్యాంక్ అధికారులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రామాంజనేయులు, ఏఏడబ్ల్యుఏఆర్‌డీ సంస్థ పీఏఫ్ఎల్ కౌన్సిలర్లు బాబురావు, పాపారావు, సుధాకర్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

బాలల భవిష్యత్ కోసమే విద్యావ్యవస్థలో మార్పులు

● ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ, ఫిబ్రవరి 27: బాలల బంగారు భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో పలు మార్పులు చేసి బాలలందరూ చదువుకోవాలని అమ్మఒడి, విద్యాదీవెన, విద్యావసతి వంటి పలురకాల పథకాలను ఏర్పాటుచేశారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తెలిపారు. స్థానిక జాషువా కళాప్రాంగణంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా బాలలకు సంబంధించిన చట్టాలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని బాలల హక్కులకు సంబంధించిన పలు అంశాల గురించి వివరించారు. అనంతరం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి పాల్గొని మాట్లాడుతూ సాంఘిక దురాచారాన్ని, బాలల హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై వివరించారు. కార్యక్రమంలో సీడీపీవో బి.అరుణ, ఈపూరు ఎంపీడీవో రంగనాయకులు, జడ్పీటీసీ చౌడయ్య, ఎంఈవో జఫ్రుల్లా, మోడల్ ప్రిన్సిపాల్స్ పద్మావతి, సునీల్‌చౌదరి, వెలుగు సిబ్బంది, వైద్యులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపై కుమారుడి దాడి

వినుకొండటౌన్, ఫిబ్రవరి 27: తల్లిపై కొడుకు దాడిచేసిన సంఘటన పట్టణంలోని మహాత్మాగాంధీ క్లాత్ మార్కెట్ వద్ద మంగళవారం చోటు చేసుకుంది. బాధితురాలి కథనం మేరకు... నూజెండ్ల మండలం చెరుకుంపాలెం గ్రామానికి చెందిన వడ్లమూడి అంబికారాణి గత కొన్నేళ్లుగా టైలరింగ్ చేస్తూ జీవనం సాగిస్తోంది. చెడు వ్యసనాలకు అలవాటుపడిన పెద్ద కుమారుడు ఈశ్వర్‌సాయి తమను సక్రమంగా చూడటం లేదని, డబ్బులు ఇవ్వడంలేదనే సాకుతో షాపులోని కత్తెర, ఇతర వస్తువులతో దాడిచేశాడు. దాడిలో గాయపడిన అంబికారాణి వినుకొండ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతోంది. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు.



వీ అప్పాపురంలో మహిళలతో మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ

వీ అప్పాపురం గ్రామంలో ఇంటింటి సర్వే

నూజెండ్ల ఫిబ్రవరి 27: మండలంలోని వీ అప్పాపురంలో మంగళవారం ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ సచివాలయ సిబ్బందితో ఇంటింటి సర్వే చేయించారు. ప్రజల జీవన ప్రమాణాలు, వారి ఆర్థిక, సామాజిక, విద్యా వైద్య పరంగా వారు ఏ స్థాయిలో ఉన్నారనే అంశాలు, గ్రామంలో పంటల సాగు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై సమగ్రంగా అధ్యయనం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ రవి కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి

● మండల సమాఖ్య ఏపీఎం వాసుబాబు

శావల్యాపురం, ఫిబ్రవరి 27: ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై మహిళా రైతులు అవగాహన పెంచుకొని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించేలా పంటలను పండించాలని ఏపీఎం గుమ్మడిల్లి వాసుబాబు అన్నారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ విధానాలపై డ్వాక్రా మహిళలకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీఎం మాట్లాడుతూ శావల్యాపురం మోడల్ మండలంగా ఎంపికైనందున రానున్న రోజుల్లో డ్వాక్రా గ్రూపుల్లోని మహిళా రైతులకు ప్రకృతి వ్యవసాయాన్ని ఎజెండాగా పెట్టి శ్రీనిధితో సమ్మేళనం చేసి వారి పండించే పంటలకు పెట్టుబడులు పెట్టేలా ప్రభుత్వం కార్యాచరణను సిద్ధం చేస్తుందన్నారు. ప్రకృతి వ్యవసాయ సీఆర్పీలు ప్రకాష్, లక్ష్మీదుర్గ మాట్లాడుతూ ఏటీఎం మోడల్ పంటలైన కూరగాయలు, దుంపజాతి, తీగజాతి, పప్పుజాతి పంటలను పండించడం ద్వారా ఎక్కువ లాభాలను సాధించవచ్చన్నారు. ఆవుపేడ, ఆవుమూత్రం, ఆకులు, అలములతో కషాయాలు తయారు చేసుకొని పంటలకు ఎరువులుగా వాడాలన్నారు. సమావేశంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు జి.నారాయణమ్మ, సభ్యులు భార్గవి, కుమారి, వరలక్ష్మి, అకౌంటెంట్ వెంకాయమ్మ పాల్గొన్నారు.



అసంపూర్తిగా నిర్మాణం నిలిచిపోయిన తహసీల్దార్ కార్యాలయాన్ని చూపుతున్న జీవీ ఆంజనేయులు

అసంపూర్తి నిర్మాణాలను పూర్తిచేయాలి

● తహసీల్దార్ జీవీ ఆంజనేయులు

బొల్లాపల్లి, ఫిబ్రవరి 27: మండలంలో అసంపూర్తిగా నిలిచిన ప్రభుత్వ భవనాల నిర్మాణాలను పూర్తిచేయాలని మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం నిర్మాణం నిలిచిపోయిన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని జీవీ ఆంజనేయులు పరిశీలించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేపట్టిన నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని మధ్యలోనే ఆపివేయటం దుర్మార్గమని, ప్రభుత్వం వచ్చి ఐదు సంవత్సరాలవుతున్నా ఒక్క ప్రభుత్వ కార్యాలయం కూడా కట్టడం చేత కాలేదన్నారు. రానున్న రోజుల్లో టీడీపీ, జనసేన ప్రభుత్వం రాబోతుందని, వెంటనే అసంపూర్తిగా ఉన్న తహసీల్దార్ కార్యాలయ నిర్మాణాన్ని చేపడతామన్నారు. ఆయన వెంట పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

మండలంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతిపత్రం ఇవ్వటానికి వెళ్లగా తహసీల్దార్ అందుబాటులో లేకపోవటంతో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసి గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. అనంతరం పార్టీలకు అతీతంగా మండలంలో ఉన్న డబుల్ ఓట్లను తొలగించాలని సూచించారు. ఆయన వెంట పలువురు టీడీపీ నాయకులు, జనసేన నాయకులు ఉన్నారు.

నాక్ ట్రైనింగ్ సెంటరులో నిరుద్యోగ యువతకు శిక్షణ: కలెక్టర్

నరసరావుపేట రూరల్, ఫిబ్రవరి 27: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత శిక్షణ అందించి వారికి ఉపాధి కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఏర్పాటు చేసిన నాక్ ట్రైనింగ్ సెంటరులో ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ శివ శంకర్ లోతేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన ఉచిత శిక్షణ కార్యక్రమంలో అందరూ క్రమశిక్షణతో నేర్చుకుని స్వయం ఉపాధిరంగంలో మంచి విజయాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ బాలు నాయక్, జిల్లా పరిశ్రమల అధికారి జి.వెంకటేశ్వర్లు, నైపుణ్యాభివృద్ధి అధికారి కె. సంజీవరావు, నాక్ అదనపు డైరెక్టర్ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

నరసరావుపేట కల్చరల్, ఫిబ్రవరి, 27: పట్టణంలోని స్థానిక మునిసిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవంను పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ సాంకేతిక మండలి, విజయవాడ వారి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా విద్యాశాఖ నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో నూతన ఆలోచనలు, పరిశీలనాసక్తి, పరిశోధనాసక్తి పెంపొందించడం వలన శాస్త్రవేత్తలు తయారై, నూతన ఆవిష్కరణలకు అంకురార్పణ చేయవచ్చన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సైన్స్‌లో క్విజ్, డిబేట్ పోటీలు నిర్వహించారు. క్విజ్‌లో ప్రథమ బహుమతి జడ్పీహెచ్ఎస్, తూబాడు, ద్వితీయ బహుమతి జడ్పీహెచ్ఎస్, శంకరభారతీపురం, తృతీయ బహుమతి జడ్పీహెచ్ఎస్ పాలపాడు విద్యార్థులు కైవసం చేసుకున్నారు. కార్యక్రమాన్ని జిల్లా సైన్స్ సమన్వయకర్త ఎ.ఎ.మధుకుమార్ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.వి.హెచ్. రఘురామ్, కె.నాగపావని, ఒ.సాంబయ్య, డి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ అంశాలపై రైతులకు అవగాహన ఉండాలి

● జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి అమలకుమారి

నరసరావుపేట రూరల్, ఫిబ్రవరి 27: పంట పొలాల్లో వ్యవసాయ పర్యావరణ విశ్లేషణలో భాగంగా రైతులు అనుకూల, ప్రతికూల అంశాల ఆధారంగా రైతులు నిర్ణయాలు తీసుకోవాలని జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి కె.అమలకుమారి తెలిపారు. పట్టణంలోని అంజిరెడ్డి మీటింగ్ హాల్లో మంగళవారం ప్రకృతి వ్యవసాయ రైతు శాస్త్రవేత్తల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కె.అమలకుమారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో ఆరోగ్యకరమైన పంటలను పండించిన ఇంటర్, ఆపైన చదివిన అర్హులైన రైతులను శాస్త్రవేత్తలుగా ఎంపికచేసి వారికి శిక్షణ ఇస్తున్నట్లు కె.అమలకుమారి తెలిపారు. కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ అధికారి తిమోతిక్, ఎండి బాషా, టి. భవాని, తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న సంఘం సభ్యులు

విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం అన్నదానం

వినుకొండటౌన్, ఫిబ్రవరి 27: నరసరావుపేట రోడ్డులోని విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం కార్యాలయంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం గత 10సంవత్సరాల నుంచి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన గంగినేని వెంకటేశ్వరరావుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కోటేశ్వరరావు, సుబ్బయ్యశర్మ, హనుమంతరావు, బీపీఎస్ సుందరరావు, రామలింగేశ్వరరావు, రాము, దీక్షితులు, శంకరరావు, రాఘవయ్య, నారాయణరావు, ఎంఈవీ శర్మ, కృష్ణమూర్తి, ఆదిరాములు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వీరాంజనేయస్వామి దేవాలయ వార్షికోత్సవం

నాదెండ్ల, ఫిబ్రవరి 27: మండలంలోని గణపవరం గ్రామ పరిధిలోని లింగంగుంట్ల రహదారి పక్కన ఉన్న వీరాంజనేయస్వామి వారి దేవాలయ వార్షికోత్సవాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామి వారికి అభిషేకాలు, సహస్ర నామార్చనతో ఆకు పూజ తదితరాలను చేయటంతో పాటు ప్రత్యేక అలంకారం చేశారు. గణపవరంతో పాటు పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. కాగా మాజీ మంత్రి పుల్లారావు సతీమణి వెంకటకుమారి, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, పెంటాల శేషయ్య శివబాబు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమాన్ని కమిటీ సభ్యుడు కాట్రు శ్రీను, మల్లికార్జునరావు, కాట్రు శివరామకృష్ణ, కృష్ణారావు, అనిశెట్టి సుబ్బారావు, మస్తాన్‌బాబు తదితరులు పర్యవేక్షించారు.

మోడరన్ స్కూల్‌లో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

చిలకలూరిపేట, ఫిబ్రవరి 27: జాతీయ విజ్ఞాన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మోడరన్ స్టెల్లార్ స్కూల్‌లో మంగళవారం విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. స్థానిక వైద్యులు కందిమళ్ళ వాసుదేవ అంకమ్మ చౌదరి, కందిమళ్ళ తేజస్వి దంపతులు సంయుక్తంగా ఈ ప్రదర్శను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న నాటి నుంచే ప్రతి ఒక్కరు సైన్స్‌పై అవగాహన కలిగేలా ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులు రెండు వందలకు పైగా అంశాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా బయాలజీ విభాగాన్ని స్కూల్ వ్యవస్థాపకులు చేబ్రోలు మహేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దేవులపల్లి ఫణికుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు ప్రత్యూష, పద్మజ తదితరులు పాల్గొన్నారు.